

# మనజనప్రగతి

జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక

సంపుటి : 6 సంచిక : 161 పేజీలు : 8 వెల : రూ.2/- మంగళవారం 07 జులై 2026 వైఎస్సార్ కడప

Circulated by Kadapa, Ananthapur, Chittor, Vishakapatanam, Srikakulam, Elluru, Thirupathi, Ongole, Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool

## ఎపిలో ముగ్గురు అదనపు న్యాయమూర్తులు

**- ప్రమాణం చేయించిన ప్రధాన న్యాయమూర్తి లీసాగిల్**



**అమరావతి,మన జనప్రగతి జూలై 06:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ముగ్గురు అదనపు న్యాయమూర్తులు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మిగతా2లో...

## ముగ్గురు పిల్లలున్న జంటలకు 5వేల నజరానా

**- ఎపి ప్రభుత్వం కీలక ఆదేశాలు**

**అమరావతి,మన జనప్రగతి జూలై 06:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జనాభా సమ తుల్యతను కాపాడటం , కుటుంబ సంక్షేమాన్ని పెంపొందించడం లక్ష్యంగా ఒక వినూత్న నిర్ణయాన్ని తీసుకుంది. రాష్ట్రంలో ఎక్కువ సంతానాన్ని మిగతా2లో...



## ఎపిలో విలేజ్ మార్ట్‌ల ఏర్పాటు

**మార్కెట్ ధరలకన్నా తక్కువగా సరుకుల విక్రయం**

**ప్రత్తిపాడు నియోజకవర్గంలో ప్రారంభించిన మంత్రి నాదెండ్ల**

**గుంటూరు,మన జనప్రగతి జూలై 06:** గ్రామాల్లో విలేజ్ మార్ట్‌లకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రేషన్ షాపుల ద్వారా తక్కువ ధరకే నిత్యావసరాల అమ్మకాలు జరగనున్నాయి. ప్రత్తిపాడు నియోజకవర్గం లాల్‌పురంలో పైలట్ ప్రాజెక్ట్‌ను ఏపీ మంత్రి నాదెండ్ల మిగతా2లో...

# గిరిజన ప్రాంతాల్లోనూ అన్న క్యాంటీన్లు

**● పబ్లిక్ గ్రీవెన్స్ సమస్యలు తక్షణం పరిష్కరించాలి ● అధికారులను ఆదేశించిన సిఎం చంద్రబాబు**



**అమరావతి,మన జనప్రగతి జూలై 06:** గిరిజన ప్రాంతాల్లో అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. గిరిజనులకు నాణ్యమైన భోజనం అందించాలన్నదే లక్ష్యమని అన్నారు. పీజీఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని వ్యాఖ్యానించారు. పట్టణ ప్రాంత స్థానిక సంస్థల్లో జీరో వేస్ట్ లక్ష్యమని పేర్కొన్నారు. సోమవారం రియల్ టైమ్ గవర్నెన్స్ నుంచి వివిధ అంశాలపై సీఎం చంద్రబాబు మిగతా2లో...



## మత్స్యకారుల గల్లంతుపై డిప్యూటి సిఎం ఆందోళన

**గాలింపు చర్యలు ముమ్మరం చేయాలిన పవన్ ఆదేశం**

**అమరావతి,మన జనప్రగతి జూలై 06:** విశాఖ హార్బర్ నుంచి సముద్రంలో చేపల వేటకు వెళ్లిన ఏడుగురు మత్స్యకారులు గల్లంతైన ఘటనపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆందోళన వ్యక్తం చేశారు. సముద్రంలో మత్స్యకారుల గల్లంతుపై ఆరా తీశారు. విస్తృతంగా మిగతా2లో...

## ఐదేళ్లలో 20 వేల స్టార్టప్‌లు.. లక్ష ఉద్యోగాలు

**- ఎపి లక్ష్యం ఇదేనని వెల్లడించిన మంత్రి లోకేశ్**

**అమరావతి,మన జనప్రగతి జూలై 06:**ఐదేళ్లలో 20 వేల స్టార్టప్‌లు, లక్ష ఉద్యోగాలే లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. 'వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్' లక్ష్యంతో ఏపీ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని పేర్కొన్నారు. సోమవారం దక్షిణ కొరియాలో సియోల్ బిజినెస్ ఏజెన్సీ మిగతా2లో...




## ఆరు రోజుల పాటు ప్రధాని విదేశీ పర్యటన

**● ఇండోనేషియాకు చేరుకున్న ప్రధాని మోడీ ● గగనతలంలో యుద్ధవిమానాల ఎస్కార్ట్ ● ఘనంగా స్వాగతం పలికిన ఇండోనేసియా అధ్యక్షుడు**



**న్యూఢిల్లీ,మన జనప్రగతి జూలై 06:**ప్రధాని నరేంద్రమోదీ ఇండోనేసియా పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయనకు అరుదైన గౌరవం లభించింది. మోదీని ఆ దేశం ప్రత్యేకంగా స్వాగతించింది. ఆయన ప్రయాణిస్తున్న విమానం జకార్తా గగతనలంలోకి ప్రవేశించగానే.. ఆ దేశ వైమానిక దళానికి చెందిన యుద్ధ విమానాలు ఎస్కార్ట్‌గా వచ్చాయి. ప్రధాని మోదీ విమానాశ్రయానికి చేరుకోగానే ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో స్వాగతం పలికారు. ఈ విషయాన్ని ప్రధాని మోదీ సోషల్ మీడియాలో పంచుకున్నారు. తాను జకార్తా చేరుకున్నానని.. ప్రబోవో సుబియాంతో స్వాగతం పలికిన తీరు తనను ఎంతగానో కదిలించిందని పేర్కొన్నారు. అన్ని రంగాల్లో ఇరు దేశాల మధ్య భాగస్వామ్యాన్ని మరింత పెంచే లక్ష్యంతో ముందుకు వెళ్తామన్నారు. ఇండోనేసియాలో పర్యటన ముగిసిన అనంతరం ప్రధాని మోదీ జులై 8న ఆస్ట్రేలియా మిగతా2లో...



## అభివృద్ధికి అడ్డుపడితే గుణపాఠం తప్పదు

**- వైసిపికి మంత్రి నారాయణ హెచ్చరిక**

**నెల్లూరు,మన జనప్రగతి జూలై 06:** ఏపీలో జరుగుతున్న అభివృద్ధి పనులకు అడ్డుపడితే ప్రజలు సహించరని.. మంచిని చెడుగా చూపిస్తే, ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని పురపాలక శృాఖ మంత్రి నారాయణ హెచ్చరించారు. సోమవారం నెల్లూరులో మంత్రి నారాయణ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మల్లెల సంజీవయ్య హైస్కూల్, ప్రైమరీ స్కూల్‌లో మధ్యాహ్న భోజన నాణ్యతను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో మూసేసిన వీఆర్స్‌ని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పున: ప్రారంభించామని మంత్రి మిగతా2లో...

## రూ.500 కోట్ల సాస్కి నిధులతో గురుకుల భవనాలు

**● అదనంగా మరో 10 కొత్త బీసీ గురుకులాల ఏర్పాటు**

**● బిసి సంక్షేమశాఖ మంత్రి సవిత వెల్లడి**



**అమరావతి,మన జనప్రగతి జూలై 06:** రూ.500 కోట్ల సాస్కి నిధులతో ఎంజేపీ గురుకులాలకు శాశ్వత భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు మంత్రి సవిత చెప్పారు. రాష్ట్రంలో ఉన్న 109 గురుకులాలకు అదనంగా మరో 10 కొత్త బీసీ గురుకులాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బీసీ విద్యార్థులకు నీట్, ఐఐటీ ప్రవేశాల కోసం టేకులోడు, సింహాచలంలో రెండు ఎక్స్‌లెన్స్ సెంటర్లు ఏర్పాటు చేస్తామన్నారు.బీసీ సంక్షేమానికి తొలి మూడు బడ్జెట్లలో వరుసగా రూ.39 వేల కోట్లు, రూ.47 వేల కోట్లు, రూ.51 వేల కోట్లను కూటమి ప్రభుత్వం కేటాయించిందని మంత్రి సవిత తెలిపారు. సోమవారం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. మూడో బ్జడెట్‌లో బీసీల సంక్షేమం కోసం రికార్డు స్థాయిలో రూ.51 వేల కోట్లు కేటాయించామన్నారు. ఆరు బాలికల గురుకులాలను జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేస్తూ ఉన్నత విద్యకు అవకాశం కల్పిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. రూ.26.71 కోట్లతో 62 ఎంజేపీ గురుకుల భవనాల మరమ్మతులు మిగతా2లో...

## రెండ్రోజులపాటు జగన్ పులివెందులలో పర్యటన



**కడప,మన జనప్రగతి జూలై 06:** పులివెందుల నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళ,బుధ వారాల్లో పర్యటించనున్నారు. ఆయన మంగళవారం ఉదయం 11.30 గంటలకు పులివెందుల చేరుకుంటారు. అనంతరం భాకరాపురం క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారు. రాత్రికి అక్కడి నివాసంలో బస చేస్తారు.బుధవారం ఉదయం పులివెందుల నుంచి బయలుదేరి మిగతా2లో...

# ముగ్గురు పిల్లలున్న జంటలకు 5వేల నజరానా

(మొదటి పేజీ తరువాయి)

ప్రోత్సహించేలా సరికొత్త నగదు బహుమతులను, ప్రోత్సాహకాలను ప్రకటిస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. దక్షిణాది రాష్ట్రాల్లో మారుతున్న జనాభా రేటు, వృద్ధుల సంఖ్య పెరుగుతుండటం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం ఈ అడుగులు వేస్తోంది. నూతన విధానం ప్రకారం? ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్న కుటుంబాలను ప్రభుత్వం ప్రత్యేకంగా అభినందించనుంది. ఇందులో భాగంగా ప్రతి జిల్లాలో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది పిల్లలు కలిగిన మూడు ఉత్తమ జంటలను ఎంపిక చేసి, వారికి రూ. 5,000 చొప్పున నగదు ప్రోత్సాహక బహుమతిని అందజేయనున్నారు. వైద్య ఆరోగ్య శాఖ సమక్షంలో ఈ ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా జరగనుంది. కేవలం సంతానాన్ని పెంచడమే కాకుండా, తల్లి మరియు పుట్టబోయే బిడ్డ ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇందులో భాగంగా ఒక కాన్పుకు, మరో కాన్పుకు మధ్య కనీసం రెండేళ్ల కాలం పాటు విరామం పాటించిన దంపతులకు సైతం రూ. 5,000 నగదు ప్రోత్సాహకాన్ని అందించాలని నిర్ణయించారు. ఇది తల్లుల శారీరక ఆరోగ్యానికి ఎంతగానో దోహదపడుతుందని అధికారులు భావిస్తున్నారు. సరికొత్త విధానాలు , కుటుంబ నియంత్రణ/సంక్షేమ మార్పులపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ అవగాహన సదస్సులు, ప్రచార కార్యక్రమాల కోసం పబ్లిసిటీ బడ్జెట్ కింద రూ. 56 లక్షల నిధులను విడుదల చేసింది. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ప్రతి ఒక్కరికీ ఈ పథకాలపై స్పష్టత వచ్చేలా సమాచార శాఖ, ఆరోగ్య శాఖలు కలిసి పనిచేయను న్నాయి. ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ప్రభుత్వం ఒక ప్రత్యేక వారోత్సవాన్ని నిర్వహించనుంది. ఈ నెల 11వ తేదీ నుండి 18వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ప్రత్యేక అవగాహన ప్రచార కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టనున్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు మరియు ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొని అర్హులైన దంపతులను గుర్తించి, ప్రభుత్వ మార్గదర్శకాలపై అవగాహన కల్పిస్తారు. ఈ ప్రతిపాదనలు భవిష్యత్తులో ఏపీ జనాభా స్థిరీకరణకు, మానవ వనరుల అభివృద్ధికి ఎంతో తోడ్పడతాయని ప్రభుత్వం ఆశిస్తోంది.

# ఐదేళ్లలో 20 వేల స్టార్టప్‌లు.. లక్ష ఉద్యోగాలు

(మొదటి పేజీ తరువాయి)

కొరియన్ స్టార్టప్ ఫౌండర్లతో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి నారా లోకేశ్ పాల్గొని మాట్లాడారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లోకి కొరియన్ స్టార్టప్‌లకు ఆహ్వానం పలికారు. భారతదేశ ఏఐ రాజధానిగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దుతామని చెప్పుకొచ్చారు. అమరావతి కేంద్రంగా ఆర్టీఐహెచ్.. విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, రాజమండ్రి, అనంతపురంలో ప్రాంతీయ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని మంత్రి లోకేశ్ తెలిపారు. ఇప్పటికే 2,500కు పైగా స్టార్టప్‌లకు ఆర్టీఐహెచ్ మద్దతు ఇచ్చిందని వివరించారు. 5,200 మందికి పైగా వ్యవస్థాపకులకు ఇన్నోవేషన్ హబ్ భాగస్వామ్యం కల్పించిందని వెల్లడించారు. స్టార్టప్‌లకు సీడ్ ఫండ్, డీప్ టెక్ గ్రాంట్లు, పెట్టుబడి సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. భాగస్వామ్యంతో డీప్ టెక్ ఏంజెల్ ఫండ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇండియా-కొరియా స్టార్టప్ కారిడార్ ఏర్పాటుకు కలిసి పనిచేద్దామని మంత్రి లోకేశ్ సూచించారు. కొరియన్ కంపెనీల కోసం ప్రత్యేక 'కొరియా డెస్క్' ఏర్పాటుకు ప్రతిపాదన చేశామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ స్టార్టప్‌లకు కొరియా మార్కెట్.. కొరియా స్టార్టప్‌లకు భారత్ మార్కెట్ ఉంటుందని చెప్పుకొచ్చారు. లాజిస్టిక్స్, ఫిన్‌టెక్, డీప్‌టెక్, అడ్వాన్స్‌డ్ మ్యాన్‌ఫ్యాక్చరింగ్‌లో పెట్టుబడులను ఆహ్వానిస్తున్నామని అన్నారు. అమరావతిలో దేశ తొలి క్వాంటం ఏఐ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అమరావతి క్వాంటం వ్యాలీలో 133 క్యూబిట్ ఎ:ఓ క్వాంటం సిస్టమ్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. డేటా సెంటర్ ఎకోసిస్టమ్‌తో స్టార్టప్‌లకు భారీ కంప్యూటింగ్ సదుపాయాలు కల్పిస్తామని పేర్కొన్నారు.

# ఆరు రోజుల పాటు ప్రధాని విదేశీ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

చేరుకుంటారు. జులై 9న అక్కడ జరిగే 'మెల్‌బోర్న్ మీట్స్ మోదీ' కార్యక్రమంలో పాల్గొంటారు. అక్కడి నుంచి న్యూజిలాండ్‌కు వెళ్లనున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇవాళ ఇండోనేషియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాల పర్యటనకు బయలుదేరారు. జులై 6 నుంచి 11 వరకు కొనసాగనున్న ఈ ఆరు రోజుల పర్యటనలో ఆయా దేశాల అధినేతలతో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు మోదీ. ద్వైపాక్షిక సంబంధాల పురోగతిని సమీక్షించడంతో పాటు వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, ఇండో-పసిఫిక్ ప్రాంతీయ సహకారం వంటి అంశాలపై కీలకంగా చర్చించనున్నారు. అలాగే భారతీయ ప్రవాసులను ఉద్దేశించి ప్రసంగించడంతో పాటు ప్రముఖ వ్యాపారవేత్తలతోనూ సమావేశం కానున్నారు. పర్యటనకు ముందు ప్రధాని నరేంద్ర మోదీ ఓ కీలక ప్రకటన విడుదల చేశారు. ఇండోనేషియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ పర్యటనలు భారత యాక్ట్ ఈస్ట్ పాలసీ, మహాసాగర్ విజన్‌కు మరింత బలం చేకూరుస్తాయని ఆయన తెలిపారు. స్వేచ్ఛాయుత, బహిరంగ, సమ్మిళిత ఇండో-పసిఫిక్ ప్రాంత నిర్మాణంపై భారత్ నిబద్ధతను ఈ పర్యటన మరింత బలోపేతం చేస్తుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రధాని మోదీ జులై 6 నుంచి 8 వరకు ఇండోనేషియాలో పర్యటించనున్నారు. ఆ దేశ అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో ఆహ్వానం మేరకు ఈ పర్యటన జరుగుతోంది. ప్రధానిగా నరేంద్ర మోదీ నాలుగోసారి ఇండోనేషియాలో పర్యటిస్తున్నారు. జకార్తాలో అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతోతో ప్రధాని మోదీ సమావేశమై ద్వైపాక్షిక సంబంధాల పురోగతిని సమీక్షించనున్నారు. అనంతరం భారతీయ ప్రవాసులను ఉద్దేశించి భారీ సభలో ప్రసంగించనున్నారు. అలాగే యునెస్కో ప్రపంచ వారసత్వ జాబితాలో ఉన్న యోగ్యకర్తలోని ప్రంబనన్ ఆలయ సముదాయాన్ని సందర్శించనున్నారు. ఇండోనేషియా పర్యటన అనంతరం జులై 8 నుంచి 10 వరకు ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో ప్రధాని మోదీ పర్యటించనున్నారు. ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్‌తో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. అలాగే ఆ దేశ గవర్నర్ జనరల్ సామ్ మోస్టిన్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకోనున్నారు. ఈ సందర్భంగా నిర్వహించే ఇండియా-ఆస్ట్రేలియా సీఈఓల ఫోరంలో పాల్గొని ఇరు దేశాల ప్రముఖ పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. భారతీయ ప్రవాసులతోనూ ప్రత్యేకంగా సమావేశమవుతారు. ఆస్ట్రేలియాపర్యటన అనంతరం జులై 10, 11 తేదీల్లో న్యూజిలాండ్‌లో ప్రధాని మోదీ పర్యటించనున్నారు. ఆ దేశ ప్రధానమంత్రి క్రిస్టోఫర్ లక్సన్ ఆహ్వానం మేరకు ఈ పర్యటన జరుగనుంది. మరోవైపు దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత న్యూజిలాండ్‌ను సందర్శిస్తున్న తొలి భారత ప్రధానమంత్రిగా మోదీ నిలవనున్నారు. ఆక్లాండ్‌లో ప్రధాని లక్సన్‌తో సమావేశమై వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, ద్వైపాక్షిక సహకారం తదితర అంశాలపై సమగ్రంగా చర్చించనున్నారు. గత రెండేళ్లలో ఇరు దేశాల మధ్య ముఖ్యంగా వాణిజ్యం, రక్షణ రంగాల్లో నమోదైన పురోగతిని సమీక్షించ నున్నారు. అదే సమయంలో ప్రముఖ వ్యాపార, క్రీడా రంగాల ప్రముఖులతోనూ ప్రధాని నరేంద్ర మోదీ సమావేశం కానున్నారు. ఆ తర్వాత భారతీయ ప్రవాసులను ఉద్దేశించి భారీ సభలో ప్రసంగించనున్నారు.

# రూ.500 కోట్ల సాస్కి నిధులతో గురుకుల భవనాలు

(మొదటి పేజీ తరువాయి)

చేపడుతున్నట్లు చెప్పారు. గురుకుల విద్యార్థులకు నాణ్యమైన విద్య, పోషకాహారం, క్రీడా సామగ్రి, ట్రాక్‌సూట్లను అందజేస్తున్నామన్నారు. చెస్‌లో ప్రతిభ పెంపొందించేందుకు ఏపీ చెస్ అకాడమీతో ఎంవోయూ కుదుర్చుకున్నామని తెలిపారు. 998 బీసీ హాస్టళ్లలో 85 వేల మంది విద్యార్థులకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. రెండేళ్లలో రూ.80 కోట్లతో బీసీ హాస్టళ్ల మరమ్మతులు, మౌలిక వసతులను అభివృద్ధి చేశామని మంత్రి తెలిపారు. 772 హాస్టళ్లలో ఆర్వో ఎ÷-లాంట్లు, 642 హాస్టళ్లలో ఇన్వర్టర్లను ఏర్పాటు చేశామన్నారు. సివిల్స్, డీఎస్సీ, గ్రూప్-1, గ్రూప్-2 పోటీ పరీక్షలకు బీసీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. విశాఖపట్నం, అనంతపురం, తిరుపతిలో మూడు ప్రత్యేక బీసీ స్టడీ సర్కిళ్లను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. రూ.1000 కోట్లతో ఆదరణ-3.0 అమలు చేసి బీసీలకు ఆధునిక పరికరాలను పంపిణీ చేస్తామన్నారు.

బీసీల ఆత్మగౌరవం కోసం దేశంలోనే తొలి బీసీ రక్షణ చట్టాన్ని ప్రభుత్వం తీసుకురానుందన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల అమలుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. అన్ని జిల్లా కేంద్రాల్లో బీసీ భవనాల నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని సవిత తెలిపారు. బీసీ కార్పొరేషన్ ద్వారా రెండేళ్లలో 117.68 లక్షల మంది లబ్దిదారులకు రూ.32,533.68 కోట్ల సహాయం అందించామన్నారు. గత ఐదేళ్ల కాలంలో గొడ్డలి పార్టీ అక్రమాలకు చట్టప్రకారం శిక్ష తప్పదని హెచ్చరించారు. రైజింగ్ రాయలసీమ.. సీఎం చంద్రబాబు నాయుడు నమ్మిన సిద్ధాంతమన్నారు. అన్ని రంగాల్లోనూ రాయలసీమను దేశంలోనే అగ్రస్థానంలో నిలబెట్టేలా రేయింబవళ్లు కృషి చేస్తున్నారని తెలిపారు. హార్టికల్చర్, ఐటీ, పారిశ్రామిక, డిఫెన్స్, పర్యాటక , డ్రోన్ హబ్‌లుగా రాయలసీమను ముందంజలో నిలబెడుతున్నారని అన్నారు. గడిచిన రెండేళ్లలో రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడుల్లో దాదాపు మూడో వంతు అంటే రూ.85 వేల కోట్లకు పైగా పెట్టుబడులు రాయలసీమకే వచ్చాయని మంత్రి సవిత పేర్కొన్నారు.

# ఉద్యోగుల బదిలీలు, పదోన్నతులపై నిషేధం

## - 13నుంచి అమలుకు ఏపి ప్రభుత్వం నిర్ణయం

**అమరావతి,మన జనప్రగతి జూలై 06:** ఏపీ ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు, బదిలీలపై నిషేధానికి అమలు తేదీ ఖరారైంది. జులై 13వ తేదీ నుంచి పోస్టుల సృష్టి, అప్‌గ్రేడేషన్‌పై ఏపీ ప్రభుత్వం నిషేధం అమలు చేయనుంది. కొత్త నియామకాలు, పదోన్నతులు, బదిలీలు, డిప్యుటేషన్లపై నిషేధం విధించింది. స్థానిక కేడర్ల కేటాయింపు ప్రక్రియ పూర్తయ్యే వరకు నిషేధం కొనసాగించనుంది. పీఓ-2025 అమలు నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం తాజా ఉత్తర్వులు జారీ చేసింది. ఆర్థిక శాఖ (హెచ్ఆర్-ఎ÷-లానింగ్-పాలసీ) ఆధ్వర్యంలో ఈ మెమో జారీ చేసింది. కొన్ని శాఖల్లో కేడర్ కేటాయింపుల ప్రక్రియ పూర్తి కాకపోవడంతో గడువు పొడిగించింది. ఉద్యోగ సంఘాల విజ్ఞప్తితో నిషేధం అమలు తేదీపై ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. జులై 5వ తేదీతో ముగియాల్సిన ప్రక్రియకు అదనపు గడువు ఇచ్చింది. అన్ని శాఖలు ఉత్తర్వులను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. జిల్లా కలెక్టర్లు, శాఖాధిపతులు ఈ ఉత్తర్వులు అమలు చేయాలని ఆదేశించింది. స్థానిక కేడర్ల పంపిణీ పూర్తయ్యే వరకు పరిపాలనా చర్యలపై పరిమితులు ఉంటాయని ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది.




# ఎపిలో ముగ్గురు అదనపు న్యాయమూర్తులు

(మొదటి పేజీ తరువాయి)

లిసా గిల్ వారి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. కొత్తగా నియమితులైన సునీత గంధం, ఆలపాటి గిరిధర్, పురుషోత్తమ్ కుమార్ చింతలపూడి అదనపు న్యాయమూర్తులుగా బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర హైకోర్టుకు ముగ్గురు అదనపు న్యాయమూర్తుల నియామకానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలపడంతో కేంద్ర న్యాయశాఖ అధికారిక నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ఈ నియామకాలతో ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో మొత్తం న్యాయమూర్తుల సంఖ్య 29 నుంచి 32కు పెరిగింది. హైకోర్టు ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి న్యాయమూర్తులు, న్యాయవాదులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం అనంతరం నూతన అదనపు న్యాయమూర్తులకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్ శుభాకాంక్షలు తెలిపారు.

# ఎపిలో విలేజ్ మార్ట్‌ల ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)

మనోహర్ సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ భాష్యం రామకృష్ణ, ఎమ్మెల్యే రామాంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మీడియాతో మాట్లాడారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో ప్రస్తుతం ఒక్కరోజే 7 విలేజ్ మార్ట్‌లు ప్రారంభించామని తెలిపారు. జగన్ హయాంలో రాష్ట్రంలోని 29,750 రేషన్ షాపులను పూర్తిగా నిర్వీర్యం చేశారని మంత్రి నాదెండ్ల మండిపడ్డారు. గ్రామీణ రేషన్ వ్యవస్థలో కార్పొరేట్ తరహా సంస్కరణలు తీసుకువస్తున్నామని వ్యాఖ్యానించారు. జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చేలా రేషన్ షాపులను అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విడతల వారీగా 1,000 మినీ మార్ట్‌లను ఏర్పాటు చేస్తామని చెప్పుకొచ్చారు. ఓపెన్ మార్కెట్ రేట్ల కంటే రూ.3 నుంచి రూ.4ల తక్కువ ధరకే నాణ్యమైన సరుకులు, మిల్లెట్స్ పంపిణీ చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ప్రస్తుతానికి 60 రకాల సరకులతో మీ మార్ట్‌లు ప్రారంభించినట్లు వివరించారు. రాబోయే రోజుల్లో 250 రకాల వస్తువులు అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. విలేజ్ మార్ట్‌ల్లో కూడా త్వరలోనే డిజిటల్ పేమెంట్స్ అవకాశం కల్పిస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

# గిరిజన ప్రాంతాల్లోనూ అన్న క్యాంటీన్లు

(మొదటి పేజీ తరువాయి)

సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు అంశాలపై ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు.పురపాలక, పంచాయతీరాజ్, హోం, ఎక్సైజ్ తదితర శాఖల ద్వారా అందిస్తున్న ప్రభుత్వ సేవలపై ఈ సమావేశంలో సీఎం చర్చించారు. విశాఖపట్నం సముద్రం తీరంలో బోటు మునిగి మత్స్యకారులు గల్లంతైన ఘటనలో తక్షణ స్పందనగా ఏయే విభాగాలు ఎలా స్పందించాయన్నదే కీలకమని అన్నారు. ఏపీ అభివృద్ధిలో ప్రజాపాలనలో పొలిటికల్ మేనేజ్‌మెంట్ - బ్యూరోక్రటిక్ యాక్షన్ సమపాళ్లలో ఉండాలని దిశానిర్దేశం చేశారు. పబ్లిక్ గ్రీవెన్స్ సిస్టమ్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. మూడు నెలల్లో యూఎల్‌బీల్లో చెత్త తొలగింపు పనులు చేపట్టాలని సీఎం చంద్రబాబు మార్గనిర్దేశర చేశారు. గంజాయి నిర్మూలనపై తీసుకుంటున్న చర్యలపై సమాచారం ప్రజల్లోకి వెళ్లేలా చూడాలని నిర్దేశిరచారు. క్షేత్రస్థాయిలో తాగునీరు, వ్యర్థాల సేకరణకు స్వచ్ఛ రథాలు, ఇంటింటికీ చెత్త సేకరణ లాంటి అంశాల్లో స్పష్టమైన ఎస్ఓపీ జారీ చేయాలని ఆదేశించారు. నెలరోజుల్లోగా అన్ని ప్రభుత్వ శాఖలూ అవేర్ 2.0 ద్వారా ఏ మేరకు ఫలితాలు వచ్చాయో విశ్లేషించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా కమ్యూనికేషన్ నెట్‌వర్క్ కనెక్టివిటీ కోసం మారుమూల ప్రాంతాల్లోని టవర్లను ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ చేపట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

# మత్స్యకారుల గల్లంతుపై డిప్యూటీ సిఎం ఆందోళన

(మొదటి పేజీ తరువాయి)

గాలింపు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మెరైన్ పోలీసులు, కోస్టు గార్డు, నేవీ సహకారం తీసుకోవాలని సూచించారు. గల్లంతైన మత్స్యకారులను రక్షించేందుకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందని.. ఆందోళన చెందవద్దని వారి కుటుంబ సభ్యులకు పవన్ కల్యాణ్ భరోసా ఇచ్చారు. భోగాపురం మత్స్యకారులు గల్లంతుపై విజయనగరం, విశాఖ కలెక్టర్లు రామ్ సుందర్‌రెడ్డి, అభిషిక్త్ కిషోర్‌తో మంత్రి కొండపల్లి, ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మత్స్యకారులను రక్షించేందుకు చేపట్టిన చర్యలను మంత్రికి వివరించారు కలెక్టర్లు. గల్లంతైన ఏడుగురు మత్స్యకారుల నాయకుడితో ఫోన్లో మాట్లాడినట్లు మంత్రికి, ఎంపీకి వివరించారు కలెక్టర్లు. ఏడుగురు మత్స్యకారుల్లో ఆరుగురికి లైఫ్ జాకెట్లు ఉన్నాయని.. ఒకరికి లైఫ్ జాకెట్ లేనట్లుగా చెప్పారు కలెక్టర్లు. నేవీ హెలికాప్టర్ల ద్వారా రెస్క్యూ ఆపరేషన్ చేపట్టినట్లుగా చెప్పారు కలెక్టర్లు. సముద్ర తీర ప్రాంతానికి దగ్గర్లోనే ఉండటంతో మత్స్యకారులకు ఎలాంటి ఇబ్బంది ఉండదని మంత్రి తెలిపారు. మత్స్యకారులను సేఫ్‌గా తీసుకువచ్చేందుకు ప్రభుత్వం ముమ్మరంగా గాలిస్తోందని మంత్రి కొండపల్లి, ఎంపీ కలిశెట్టి వివరించారు.

# అభివృద్ధికి అడ్డుపడితే గుణపాఠం తప్పదు

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. వీఆర్‌ని తలదన్నేలా మరో 15 హైస్కూల్స్‌ను ఆధునికీకరిస్తున్నామని చెప్పుకొచ్చారు. వచ్చే విద్యా సంవత్సరానికి అన్ని స్కూల్స్ సిద్ధం చేస్తామని వెల్లడించారు. వైసీపీ నేతలు వాటిపైనా విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. రాజకీయ లబ్ధికోసం, ఉనికి కోసం జగన్ అండ్ కో ఆరోపణలు చేస్తే చెడ్డవారిగా మిగిలిపోతారని హెచ్చరించారు. పరిశుభ్రతతో పాటు విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. మంత్రి లోకేశ్ ఆలోచనలకు అనుగుణంగా నెల్లూరులో స్కూల్స్‌ను అభివృద్ధి చేస్తున్నామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.


# రెండ్రోజులపాటు జగన్ పులివెందులలో పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

ఉదయం 7.30 గంటలకు ఇడుపులపాయ చేరుకుంటారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద నిర్వహించనున్న ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని నివాళులర్పిస్తారు. కార్యక్రమం అనంతరం వైఎస్ జగన్ అక్కడి నుంచి తిరుగు ప్రయాణం అవుతారు.

# పోలవరం సముద్ర తీరంలో మత్స్యకారుల గల్లంతు

## - నేవీ, కోస్ట్ గార్డు అధికారులతో మంత్రి అచ్చన్న సమీక్ష



**అమరావతి,మన జనప్రగతి జూలై 06:** అనకాపల్లి జిల్లా ఎస్ రాయవరం మండలం రేవు పోలవరం సముద్ర తీరంలో పడవ బోల్తా ఘటనలో మత్స్యకారుల గల్లంతుపై మంత్రి అచ్చెన్నాయుడు సమీక్ష నిర్వహించారు. సోమవారం గల్లంతైన మత్స్యకారుల గాలింపు చర్యలపై నేవీ, కోస్ట్ గార్డు అధికారులతో సమావేశమై చర్చించారు. గాలింపు చర్యలను మరింత వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గల్లంతైన మత్స్యకారులు క్షేమంగా తిరిగి వచ్చేలా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. రెండో రోజూ ప్రత్యేక నౌక, రెస్క్యూ బోటు, హెలికాప్టర్‌తో నేవీ, కోస్ట్ గార్డు సంయుక్త గాలింపు కొనసాగుతోందని మంత్రికి అధికారులు తెలిపారు. కారి చిన్న ఇచ్చిన సమాచారం ఆధారంగా మిగిలిన ఆరుగురు మత్స్యకారుల కోసం గాలింపు కొనసాగిస్తున్నామన్నారు. కారి చిన్నను విశాఖ ఫిషింగ్ హార్బర్‌కు కోస్ట్ గార్డు తీసుకురానుంది. గల్లంతైన వారిలో కారి గంగయ్య, అమర అప్పలరాజు, కారి సితోడు, మేడ చిన అమ్మోరు, కారి చిన్నయ్య, రాగుతూ బండియ్యలు ఉన్నారు.

మనజనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
07 - 07 - 2026

# ప్రతి ఒక్కరు క్రీడాస్ఫూర్తి కలిగి ఉండాలి

**- అమరావతి ఛాంపియన్‌షిప్2026 పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్.**




**కర్నూలు బ్యూరో మన జనప్రగతి జూలై 06:**ప్రతి ఒక్కరు క్రీడాస్ఫూర్తి కలిగి ఉండాలి అని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ సిరి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి అమరావతి ఛాంపియన్‌షిప్2026 పోస్టర్‌ను అధికారులతో కలిసి ఆవిష్కరించారు. యువతలో క్రీడాస్ఫూర్తి, ఆరోగ్యకర జీవనశైలిని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అండర్-17, అండర్-23 విభాగాల్లో 12 క్రీడాంశాలతో ఈ ఛాంపియన్‌షిప్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పోటీలు నిర్వహించి విజేతలకు మొత్తం రూ.91.90 లక్షల నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు, యువత పెద్ద ఎత్తున నమోదు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 50 మంది లబ్ధిదారులకు రూ.32.50 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ


**● ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే కె.ఈ శ్యామ్ కుమార్**



**పత్తికొండ మన జనప్రగతి జూలై 06:** -పత్తికొండ నియోజకవర్గంలోని పత్తికొండ, మద్దికేర, తుగ్గలి, కృష్ణగిరి, వెల్దుర్తి మండలాలకు చెందిన 50 మంది లబ్ధిదారులకు రూ.32.50 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను పత్తికొండ ఎమ్మెల్యే కె.ఈ. శ్యామ్ కుమార్ సోమవారం తన క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్ద కొడుకులా అండగా నిలుస్తూ సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని పేర్కొన్నారు.ఆరోగ్యశ్రీ పథకం వర్తించని అనారోగ్య పరిస్థితుల్లో కూడా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అవసరమైన ఆర్థిక సహాయం అందించి బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం వివిధ సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని ఎమ్మెల్యే అన్నారు.సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులు తమకు ఆర్థిక సహాయం అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి, అలాగే తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సహకరించిన ఎమ్మెల్యే కె.ఈ. శ్యామ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# వచ్చిన ఫిర్యాదులు విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

**● ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 109 ఫిర్యాదులు: జిల్లా ఎస్.పి విక్రాంత్ పాటిల్.**



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి జూలై 06:-** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశించారు.కర్నూల్ కొత్తపేటలో ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 109 ఫిర్యాదులు వచ్చాయి.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ హుస్సేన్ పీరా, సిఐలు శివశంకర్, షేక్ ఇస్మాయిల్ , మస్తాన్ వలి లు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ మంజూరుపై హర్షం




**కర్నూలు బ్యూరో మన జనప్రగతి జులై 06:-** పాత పెన్షన్ మంజూరు పై హర్షం వ్యక్తం చేసిన 2004 బ్యాచ్ కానిస్టేబుళ్ళు. సోమవారంకర్నూలు కొత్త పేట లోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో 2004 బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుళ్లు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా 2003 నోటిఫికేషన్ ద్వారా నియామకమైన ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం వర్తింపజేస్తూ, కేంద్ర ప్రభుత్వ మెమో57ను అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు.
21 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించినందుకు రాష్ట్ర ప్రభుత్వంకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐ ఎపి. శ్రీనివాసులు,ఆర్ ఐ లు నారాయణ, ఎస్సై సమీర్ భాషా తో పాటు 2004 బ్యాచ్‌కు చెందిన మొత్తం 48 మంది కానిస్టేబుళ్లు కర్నూలు జిల్లాలో ఉన్నారు.

# విద్యుత్ ప్రమాదాల నివారణే లక్ష్యం..ప్రతి ఒక్కరూ భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలి


**జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్.**




**కర్నూలు బ్యూరో మన జనప్రగతి జూలై 06:** విద్యుత్ ప్రమాదాలను నివారించడంలో ప్రజల అప్రమత్తత అత్యంత కీలకమని, చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణనష్టానికి దారితీసే ప్రమాదం ఉన్నందున ప్రతి ఒక్కరూ విద్యుత్ భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ సూచించారు.సోమవారం కలెక్టరేట్‌లోని సునయన సమావేశ మందిరంలో విద్యుత్ ప్రమాదాల నివారణకు సంబంధించిన అవగాహన పోస్టర్‌ను సంబంధిత అధికారులతో కలిసి జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ విద్యుత్ శాఖ విడుదల చేసిన భద్రతా సూచనలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని అధికారులకు సూచించారు. వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలు ఎక్కువగా సంభవించే అవకాశం ఉన్నందున రైతులు, గృహ వినియోగదారులు, వ్యాపార సంస్థలు, నిర్మాణ రంగ కార్మికులు, ప్రజలందరూ విద్యుత్ పరికరాలను వినియోగించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. విద్యుత్ స్తంభాలు, తీగలు, ట్రాన్స్‌ఫార్మర్ల సమీపంలో నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని, దెబ్బతిన్న విద్యుత్ తీగలు కనిపించిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. అలాగే విద్యుత్ పనులను అర్హత కలిగిన సిబ్బందితో మాత్రమే చేయించాలని, తడి చేతులతో విద్యుత్ పరికరాలను తాకరాదని, పిల్లలు విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యుత్ సంబంధిత అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1912కు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజల్లో విద్యుత్ భద్రతపై అవగాహన పెంపొందించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి భద్రతా మార్గదర్శకాలను పాటించాలని జాయింట్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు అనురాధ, శివ ప్రసాద్ రెడ్డి, విద్యుత్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఐటీల్లో మిగులు సీట్ల భర్తీకి మూడో జాబితా

**3 ట్రిపుల్ ఐటిల్లో 189 సీట్ల ఖాళీ**




**వేంపల్లె మన జన ప్రగతి జులై 06:**-రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం(ఆర్జీయూకేటీ) పరిధిలోని ఇడుపులపాయ,, ఒంగోలు, శ్రీకాకుళం, ట్రిపుల్ ఐటీలలో 2026-27 విద్యా సంవత్సరంకు సంబంధించి ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ ఇంజనీరింగ్ కోర్స్ కోసం రెండు విడతలుగా జరిగిన ప్రవేశాల అనంతరం మూడు ట్రిపుల్ ఐటీల్లో 189 సీట్లు ఖాళీ పడ్డాయి. ఈ సీట్ల భర్తీకి మూడో విడత జాబితా తయారు చేసేందుకు రంగం సిద్ధమైంది. ఈ మేరకు వర్సిటీ అధికారులు మెరిట్ విద్యార్థుల జాబితాను సిద్ధం చేసే పనిలో నిమగ్నమయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నాలుగు ట్రిపుల్ ఐటీల్లో ప్రత్యేక కేటగిరీ మినహా ఒక్కో ట్రిపుల్ ఐటీ కి 1010 చొప్పున నాలుగు ట్రిపుల్ ఐటీలకు 4040 సీట్లు కేటాయించారు. పదవ తరగతి మెరిట్ మార్కుల ఆధారంగా సామాజిక వర్గాలు ప్రత్యేక తదితర కోణాలతో ఆయా ట్రిపుల్ ఐటీలలో ఈ సీట్లు భర్తీ చేశారు. జూన్ 19, 20, 23, 24 తేదీలలో ఇడుపులపాయ, నూజివీడు, శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీలలో కౌన్సిలింగ్ నిర్వహించి అధికారులు సీట్లు భర్తీ చేశారు. అయితే సదరు ఐఐఐటీలకు ఎంపికైన విద్యార్థుల్లో కొందరు ట్రిబుల్ ఐటీ విద్యపై మోజు లేకపోవడం, లేక ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో చేరిపోవడమో లాంటివి జరగడంతో నాలుగు ఐఐఐటీలకు సంబంధించి మొదటి విడత ప్రవేశాల తర్వాత 630 సీట్లు ఖాళీపడ్డాయి. ఇందులో ఇడుపులపాయలో 174 నూజివీడులో 129 ఒంగోలులో 188 శ్రీకాకుళంలో 139 సీట్లు ఖాళీ పడ్డాయి. అయితే మొదటి విడతలో ప్రవేశాలు పొందిన విద్యార్థులు ఎవరి అనుకూలంగా వారు తమకు దగ్గర ఉన్న ట్రిబుల్ ఐటీలకు బదిలీపై వెళ్లిపోయారు. ఈ కారణంగా కేవలం మూడు ట్రిపుల్ ఐటీల్లో మాత్రమే ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో ఇడుపులపాయలో 8, ఒంగోలులో 436, శ్రీకాకుళంలో 175 సీట్లు మిగిలాయి. వీటి భర్తీ కోసం మొదటి విడత ప్రవేశాలు పొందిన విద్యార్థుల తర్వాత మెరిట్ జాబితాలో ఉన్న విద్యార్థులను యూనివర్సిటీ అధికారులు ఎంపిక చేసి ఈనెల 4న ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలోని ఇడుపులపాయ, ఒంగోలు ట్రిపుల్ ఐటీల్లోను, శ్రీకాకుళం ట్రిబుల్ ఐటీ లోనూ రెండో విడత ప్రవేశాలు కల్పించారు. ఈ ప్రవేశాలలో 430 మంది విద్యార్థులు ప్రవేశాలకు పొందగా 189 సీట్లు ఖాళీ పడ్డాయి. అందులో ఇడుపులపాయలో 6 సీట్లు, ఒంగోలులో 116, శ్రీకాకుళంలో 67 సీట్లు మిగిలిపోయాయి. వీటి భర్తీ కోసం ఏలూరు జిల్లా నూజివీడు ట్రిపుల్ ఐటీ లో మూడో విడత జాబితా తయారీలో వర్సిటీ అధికారులు నిమగ్నమయ్యారు. త్వరలో మూడో విడత జాబితా రాష్ట్రంలోని ఇడుపులపాయ, ఒంగోలు శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీలలో రెండు విడతల ప్రవేశాల తర్వాత ఖాళీపడ్డ 189 సీట్ల కోసం వెయిటింగ్ జాబితా రూపొందిస్తున్నాం. నూజివీడు ట్రిపుల్ ఐటీ లో ఈ మేరకు అధికారులు మూడో విడత కౌన్సిలింగ్ కోసం విద్యార్థుల జాబితాను వడపోత పోస్తున్నారు. త్వరలోనే మూడో విడత విద్యార్థుల అర్హుల జాబితా వర్సిటీ అధికారిక వెబ్సైట్లో పొందుపరుస్తాం ఆచార్య డాక్టర్ సంద్ర అమరేంద్ర కుమార్ ఆర్జియుకేటి రిజిస్టర్ తెలిపారు.

# సజావుగా సాగిన మండల సర్వసభ్య సమావేశం

**అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి అధికారులకు,ఎంపీపీ నాగమణి సూచనలు**



**బొమ్మనహాల్ మన జనప్రగతి జూలై 6:**-మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ముల్లంగి నాగమణి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు,ఈ సమావేశంలో మండలంలోని వివిధ ప్రభుత్వ శాఖలు అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పురోగతిపై శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు,ఎంపీపీ ముల్లంగి నాగమణి మాట్లాడుతూ..మండలంలో ఏ గ్రామంలోనైన ముఖ్యంగా తాగునీరు,విద్యుత్, సీసీ రోడ్లు,డ్రైనేజ్లు వంటి పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు,ఈ సందర్భంగా ఎంపిడివో విజయభాస్కర్ మాట్లాడుతూ..ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు అభివృద్ధి పనులను నాణ్యతతో,నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు.తహసీల్దార్ రఘు మాట్లాడుతూ..ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్.ఐ.ఆర్) సర్వేను ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయడం అత్యంత ముఖ్యమని తెలిపారు,అందుకు మండల,గ్రామ స్థాయి అధికారులు,అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు అందరూ సమన్వయంతో పనిచేసి ఈ నెల 14వ తేదీలోపు సర్వేను విజయవంతంగా పూర్తి చేయడానికి సహకరించాలని కోరారు,అర్హులైన ప్రతి ఓటరు వివరాలు నమోదు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు,మండల విద్యాశాఖ అధికారులు మల్లికార్జున,వీరన్న మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలను పెంచేందుకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమాల ఫలితంగా ఈ విద్యాసంత్సరంలో 110 మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చేరినట్లు తెలిపారు,ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ శ్రీనాయక్ మాట్లాడుతూ..మండలంలోని ఏడు గ్రామాల్లో అంగన్వాడీ సెంటర్లకు తాగునీటి సమస్యల పరిష్కారానికి ఒక్కొక్క సెంటర్ కు రూ.17 వేల రూపాయలు చెప్పున తాగునీటి పనులకు నిధులు మంజూరయ్యాయని,అ పనులను త్వరలోనే పనులుప్రారంభిస్తామని తెలిపారు,హౌసింగ్ ఏఈ వాసంతి మాట్లాడుతూ..మండలానికి మొత్తం 319 గృహాలు మంజూరుకాగా,ఇప్పటివరకు 275 గృహాల నిర్మాణం పూర్తయిందని తెలిపారు.మిగిలిన గృహాలను సెప్టెంబర్ నెలాఖరులోపు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేసేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు,ఉపాధి హామీ పథకం ఏపీఓ లక్ష్మీకాంతం బాయ్ మాట్లాడుతూ..వీబీజీరామ్‌జీ కార్యక్రమం ద్వారా చేపడుతున్న పనులపై వివరించారు,మండల వ్యవసాయధికారి సాయికుమార్ మాట్లాడుతూ.. పీఎంఏఐఎంఎస్ 2.0 యాప్ ఆధారంగానే రైతులకు ఎరువులు పంపిణీ చేయడం జరుగుతుంది అన్నారు,ముఖ్యంగా వర్షాలు తక్కువగా కురవడం వల్ల తుంగభద్ర ప్రాజెక్టు కు వరదనీరు తక్కువగా ఉన్నందున కొంతవరకు విత్తన సాగు ఆలస్యంగా వేసుకోవాలని తెలిపారు.అదేవిదంగా వివిధ శాఖల మండల అధికారులు వారి అంశాలపై వివరించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రఘు, ఎంపీడీవో విజయభాస్కర్, ఎంఈఓ లు మల్లికార్జున.వీరన్న, అగ్రికల్చర్ ఏవో సాయికుమార్, విబిజి-రామ్ జీ,ఎపిఓ లక్ష్మీకాంత బాయ్,హౌసింగ్ ఏఈ వాసంతి, ఆర్డబ్ల్యూఎస్ జెఈ.శీనా నాయక్, పశువైద్యాధికరి వెంకటరమణ, వెలుగు సిబ్బంది,ఐసీడీఎస్ సిబ్బంది,మరియు వివిధ గ్రామాల ఎంపీటీసీ లు పాల్గొన్నారు.

# పదో తరగతి పాఠశాల ప్రథమ స్థానం సాధించిన విద్యార్థినులకు ఘన సన్మానం




**పత్తికొండ మన జనప్రగతి జూలై 06:**-భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్), అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో పత్తికొండ కేజీబీవీలో పదో తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పాఠశాలలో ప్రథమ స్థానం సాధించిన కె. ఉషా కల్పనకు 527 మార్కులు సాధించినందుకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు పి. రామచంద్రయ్య బహుమతి అందజేశారు.ద్వితీయ స్థానం సాధించిన కె.గౌతమికి 518 మార్కులు రావడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షబానా, ఎం.పీ.యూ.పీ. పాఠశాల పందికోన విద్యా కమిటీ ఉపాధ్యక్షుడు వి. చంద్ర బహుమతిని ప్రదానం చేశారు.తృతీయ స్థానం సాధించిన వి. అఖిల, పి. లక్ష్మీ ప్రణతిలకు 502 మార్కులు సాధించిన సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా సమితి సభ్యుడు పెద్దయ్య, సీపీఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, ఏఐవైఎఫ్ పత్తికొండ మండల కోశాధికారి ఎం. రవికుమార్, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి శివ బహుమతులు అందజేశారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు డాక్యుమెంట్ ఫైల్స్, షీల్డ్‌లను అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువజన మరియు విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మన జన ప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
07 - 07 - 2026

## నిత్య పూజయ్య కోనలో భక్తులకు ఉచిత శీతల పానీయాల పంపిణీ



**సిద్ధవటం మన జనప్రగతి జూలై 06:-**లంకమల అభయారణ్యంలో వెలసిన శ్రీ నిత్య పూజయ్య కోన పంచలింగాల ఆలయం వద్ద భక్తులకు సోమవారం ఉచితంగా శీతల పానీయాలు పంపిణీ చేశారు. మండలంలోని పెద్దపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మిట్టపల్లి గ్రామానికి చెందిన నగిరి సందీప్ నాయుడు (9) జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన కుటుంబ సభ్యులు ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నిత్య పూజ్యేశ్వర కోనకు వచ్చే భక్తుల కోసం దాతలు ముందుకు వచ్చి అల్పాహారం, శీతల పానీయాలు వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ముఖ్యంగా కాలినడకన ఆలయానికి చేరుకునే వృద్ధులు, వయోవృద్ధులకు ఇలాంటి సేవలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని పేర్కొన్నారు. మిట్టపల్లి గ్రామస్థులు పాల్గొన్నారు.

## లంకమల అటవీ ప్రాంతంలో రెండు చెక్‌డ్యాంల నిర్మాణం



**సిద్ధవటం మన జనప్రగతి జూలై 06:-**సిద్ధవటం ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని లంకమల అటవీ ప్రాంతంలో జలధారజలహారతి పథకం కింద రెండు చెక్‌డ్యాంల నిర్మాణ పనులు చేపట్టారు. పంచలింగాల గుడి సమీపంలోని చిల్లవాగు, వనేశ్వరం వంక వద్ద 100 రోజుల ఉపాధి హామీ పథకం ద్వారా ఈ పనులు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజర్ కళావతి మాట్లాడుతూ, సుమారు రూ.9 లక్షల వ్యయంతో చెక్‌డ్యాంల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. పనులు పూర్తయిన అనంతరం వర్షపు నీరు నిల్వ ఉండటంతో భూగర్భ జలాల మట్టం పెరగడమే కాకుండా అటవీ ప్రాంతంలోని వన్యప్రాణులకు ఏడాది పొడవునా నీటి లభ్యత మెరుగుపడుతుందని ఆమె పేర్కొన్నారు.

## త్రాగునీటి కోసం ఖాళీ బిందెలతో మహిళల నిరసన



**సిద్ధవటం మన జనప్రగతి జూలై 06:-**మండలంలోని వంతాటిపల్లి గ్రామ ఎస్సీ కాలనీలో గత పది రోజులుగా త్రాగునీటి సరఫరా నిలిచిపోవడంతో మహిళలు సోమవారం ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. త్రాగునీరు అందక పంట పొలాల్లోకి వెళ్లి నీరు తెచ్చుకోవాల్సిన దుస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి త్రాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని మహిళలు కోరారు. ఈ విషయమై మండల విస్తరణ అధికారి మెహతాబ్ యాస్మిన్‌ను వివరణ కోరగా, వంతాటిపల్లి ఎస్సీ కాలనీలో త్రాగునీటి సరఫరా చేసే మోటారు మరమ్మతులో ఉందని తెలిపారు. మరో రెండు రోజుల్లో మరమ్మతులు పూర్తి చేసి త్రాగునీటి సరఫరాను పునరుద్ధరిస్తామని ఆమె వెల్లడించారు.

## వేంపల్లె మండల సర్వసభ్య సమావేశం 9న



**వేంపల్లె మన జనప్రగతి జూలై 06:-** వేంపల్లె మండల సర్వసభ్య సమావేశం ఈనెల 9వ తేదీ ఉదయం 10:30 గంటలకు మండల పరిషత్ సభా భవనంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కులాయమ్మ తెలిపారు. ఈ సమావేశంలో మండలంలోని గ్రామాల్లో తాగునీటి సమస్యలు, పారిశుద్ధ్యం, అభివృద్ధి పనులు,ప్రజా సమస్యలు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించనున్నట్లు ఆమె వెల్లడించారు. అన్ని శాఖల అధికారులు, ఎంపీటీసీ సభ్యులు తప్పనిసరిగా సమావేశానికి హాజరై సంబం ధిత అంశాలపై వివరాలు సమర్పించాలని ఎంపీడీవో కోరారు.

## వేంపల్లెలో పారిశుద్ధ్య పనుల మెరుగుకు తక్షణ చర్యలు

**• వేంపల్లె ప్రత్యేక అధికారి వెంకటసుబ్బయ్య**



**వేంపల్లె మన జన ప్రగతి జులై 06:-** వేంపల్లె మేజర్ పంచాయతీలో పారిశుద్ధ్య పనుల మెరుగుకు తక్షణ చర్యలు చేపట్టినట్లు పులివెందుల డివిజన్ అభివృద్ధి అధికారి, వేంపల్లి గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి గౌతుకట్ల వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. సోమవారం ఆయన వేంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ మేరకు ఆయన గ్రామపంచాయతీ ఇన్చార్జి ఈవో, డిప్యూటీ ఎంపీడీవో కాలింగిరి రమణయ్య, పారిశుద్ధ సిబ్బందితో మాట్లాడారు. పుల్లయ్య తోట, ఆర్ఎంఎస్ వీధి ఇతర ప్రాంతాల్లో పారిశుధ్యము మురుక్కాలవల పరిస్థితి దయనీయంగా ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని, సత్వరం మీరు ఆ ప్రాంతాన్ని సందర్శించి సమస్య పరిష్కరించాలని ఆయన ఈవోను ఆదేశించారు. గ్రామపంచాయతీ సిబ్బందికి చెల్లించాల్సిన జీతం డబ్బులను త్వరలోనే చెల్లిస్తామన్నారు. తాగునీటి సమస్య, పారిశుద్ధ సమస్యలపై ప్రజలు తమకు ఫిర్యాదు చేసిన వెంటనే వాటిపై స్పందించి చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లా కలెక్టర్ తమకు ఓ బాధ్యత అప్పగించారని ఆ మేరకు పనే దైవంగా పని చేసి వేంపల్లి గ్రామపంచాయతీ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. చెత్త చెదారం తరలింపు విషయంలో ప్రజల్లో చైతన్యం రావాలని, ఇళ్లల్లో ఉన్న చెత్తాచెదారాన్ని బయట రోడ్లపై వేయడం మంచిది కాదన్నారు. ఇళ్లలోని చెత్తను ప్రజలు ఇళ్ల వద్దకు వచ్చే తడి చెత్త పొడి చెత్త కార్మికులకు అందించాలని డిడిఓ కోరారు.

## శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో మత్తుపదార్థాల నివారణ,రోడ్డు భద్రతపై అవగాహన







**రాయచోటి మన జనప్రగతి జూలై 06:-**అన్నమయ్య జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం మత్తుపదార్థాల వినియోగ నివారణ, రోడ్డు భద్రత, ర్యాగింగ్ నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాయచోటి ట్రాఫిక్ సీఐ పి.వి.సుధాకర్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలని,నేరం రుజువైతే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.అలాగే గంజాయి, మద్యం, పొగాకు తదితర మత్తుపదార్థాల వల్ల శారీరక,మానసిక, ఆర్థిక నష్టాలు కలుగుతాయని, యువత వాటికి దూరంగా ఉండాలని సూచించారు.ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగించాలని, చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే. శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ క్రమశిక్షణతో విద్యలో రాణించాలని, మత్తుపదార్థాలకు దూరంగా ఉంటూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.కార్యక్రమం ముగింపులో విద్యార్థులతో ర్యాగింగ్, మత్తుపదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకటరమణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఏ. రాజేష్, అధ్యాపకులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## గాలేరు - నగరి కాలువ అభివృద్ధి పనులకు 300 కోట్లు మంజూరు

**• పనులు సజావుగా జరిగేందుకు గ్రీన్ సిగ్నల్**







**ఓబులవారిపల్లి మన జనప్రగతి జూలై 06:-** దివంగత నేత మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి.రాయలసీమ ప్రాంతంలో కరువు విలయతాండవం చేయడంతో మా ప్రాంతం రైతుల సుభిక్షంగా ఆర్థికంగా బలపడాలనే ఉద్దేశంతో గతంలో గాలేరు నగిరి కాలువను పున ప్రారంభించారు రాయలసీమ ప్రాంతం ప్రజలు కడప చిత్తూరు జిల్లాల వారు అన్ని విధాల బాగుండాలని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా చైర్మన్ టిడిపి ఇన్చార్జ్ ముఖారూపానంద రెడ్డి మరియు రైల్వే కోడూరు శాసనసభ్యులు చొరవ తీసుకొని గాలేరు నగరి కాలువను పున ప్రారంభించాలని కోటి ఆశలతో సీఎం చంద్రబాబు నాయుడును అలాగే ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ను. మంత్రి లోకేష్ బాబును కోరి వారికి సమస్యలను వివరించి గాలేరి నగిరి కాలువకు నిధులు మంజూరు చేసి మా ప్రాంతాన్ని అభివృద్ధి పదవులు నడిపించి వ్యవసాయ రంగంలో అగ్రమిగామిగా తీర్చిదిద్దా విధంగా గాలేరు నుంచి నగిరి వరకు కాలువలు ద్వారా నీటిని సరఫరా చేయించి ఇక్కడ రైతులు సుభిక్షంగా సుఖసంతోషాలతో ఉండేవిధంగా నీటిని నడిపించాలని కోరిన వెంటనే రెండు మూడు నెలలుగా ఈ సమస్యను పదేపదే అధికారులు దృష్టికి అలాగే నాయకులతో సమావేశమై గాలేరి నగిరి ఆలూ పనులకు దాదాపు 300 కోట్ల రూపాయలు మంజూరు చేయించిన ఘనత మన ముక్కారూపానంద రెడ్డి మరియు పలువురు నాయకులకే దక్కిందని పలువురు హర్షి వ్యక్తం చేస్తున్నారు. కాలేరు నగరి కాలువ ద్వారా నీటి సామర్థ్యం పెంచి రైతులు నీరు అందిస్తే రైల్వే కోడూరు ప్రాంతం కోనసీమ ప్రాంతంగా తయారవుతుందని రైతులలో ఆశలు సిగరిస్తున్నాయన్నారు. అంతేకాకుండా త్వరలో కాలేరి నగరి కాలువ పనులు ప్రారంభం రాను న్నట్లు సమాచారం అదే విధంగా కూటమి నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు కోటమి ప్రభుత్వంలో గాలేరు నగరి కాలువ పనులు పూర్తయితే ఆ ఘనత చంద్రబాబుకే దక్కుతుందని మరి కొందరు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు ఏది ఏమైనా పనులు పూర్తి అవుతాయా లేక పెండింగ్ పడతాయా వేచి చూడాల్సి ఉందని కొలువురు మేధావులు రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు

## 8న ఇడుపులపాయకు వైఎస్ జగన్, షర్మిల రాక

**• వైయస్సార్ జయంతికి వైఎస్ఆర్ ఘాట్‌లో ఏర్పాట్లు**



**వేంపల్లె మన జనప్రగతి జూలై 06:-**మాజీముఖ్యమంత్రి, వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు షర్మిల, వైయస్సార్ సతీమణి విజయమ్మ లు ఈనెల 8న ఇడుపులపాయకు రానున్నారు. ఈ మేరకు బుధవారం ఇడుపుల పాయలో నిర్వహించే దివంగత ముఖ్యమంత్రి వైయస్సార్ జయంతి వేడుకల్లో వారు పాల్గొననున్నారు. ఇందు కోసం ఎస్టేట్ సిబ్బంది వైయస్సార్ ఘాట్ ఇతర ప్రాంతాల్లో అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతి ఏటా జూలై 8, సెప్టెంబర్ 2న ఇడుపులపాయ లో జరిగే వైఎస్ఆర్ జయంతి, వర్ధంతి వేడుకల్లో విజయమ్మ, జగన్, షర్మిళ లు పాల్గొనడం ఆనవాయితీగా వస్తోంది. ఈ క్రమంలో ఇక్కడి వైఎస్ఆర్ ఘాట్ లో జరిగే జయంతి వేడుకల కోసం ముందుగా ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల, వైఎస్ఆర్ సతీమణి విజయమ్మలు ఈనెల 7వ తేదీ రాత్రి ఇడుపులపాయ చేరుకుంటారు. మరో వైపు మాజీ సీఎం జగన్ వైయస్సార్ జయంతి రోజే ఇడుపులపాయకు వస్తారని ఆ పార్టీ నాయకులు అంటున్నారు. జయంతి వేడుకల కోసం వీరన్న గట్టుపల్లి నుంచి ఇడుపులపాయలోని వైయస్సార్ ఘాట్ వరకు రోడ్డుకు ఇరు వైపులా వైఎస్ఆర్ కటౌట్లను ఏర్పాటు చేశారు. వైయస్సార్ ఘాటును బెంగళూరు నుంచి ప్రత్యేకంగా తెప్పించే పూలతో తీర్చిదిద్దుతున్నారు. వైయస్సార్ ఘాటుకు వెళ్లే దారి పొడవునా వైయస్సార్ కటౌట్లు ఏర్పాటు చేశారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకోవాలి

**• డిస్టిక్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాజశేఖర్**



**రాయచోటి స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి జులై 06:-** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని వాటి సాధనకు కష్టపడి చదవాలని డిస్టిక్ విజిలెన్స్ అండ్ మానటరింగ్ కమిటీ సభ్యులు జిల్లెల్ల రాజశేఖర్ విద్యార్థులకు సూచించారు రాయచోటి ఎర్రగుంట్ల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాలను సోమవారం నాడు సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సూచనలు చేశారు ఉన్నత లక్ష్యాలు నిర్ధర్శించుకుని వాటి సాధనకు కష్టపడి చదవాలని క్రమశిక్షణ పట్టుదల ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని విద్యార్థులకు సూచించారు కష్టపడి చదివి రాబోవు 10 తరగతి, ఇంటర్ పరీక్షలలో అత్యుత్తమ మార్కులు సాధించి తల్లిదండ్రులకు గురువులకు గురుకుల పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారుఅనంతరం గురుకులంలో విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు విద్యార్థులన అడిగి తెలుసుకున్నారు.మధ్యాహ్నం భోజనం నాణ్యత వంటగది డైనింగ్ హాల్ పరిశీలించి విద్యార్థులత కలిసి భోజనం చేశారు భోజనం నాణ్యత పై సంతృప్తి వ్యక్తం చేసి ప్రిన్సిపల్ సునీత అభినందించారు.ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సునీత,ఉపాధ్యాయులు,విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు

## బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు భావితరాలకు ఆదర్శం

**• వైకాపా నాయకుల ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు**



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జులై 06:-**బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు భావితరాలకు ఆదర్శమని రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం ఆయన అనుసరించిన విధానాలు ప్రశంసనీయమైనవని పులివెందుల వైకాపా మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలను పురస్కరించుకుని పాత ఎమ్మెల్యే క్వార్టర్ నందు వైకాపా నాయకుల ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి సేవలను కొనియాడారు. భారతదేశంలో సామాజిక న్యాయం,సమానత్వం, ప్రజాస్వామ్య విలువలు మరియు అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం అంకితభావంతో సేవలందించిన మహోన్నత నాయకుడు,స్వాతంత్ర్య సమరయోధుడు,మాజీ ఉప ప్రధానమంత్రి,భారత రత్న బాబు జగజ్జీవన్ రామ్ అని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో వైకాపా నేతలు వరప్రసాద్,చిన్నప్ప,గంగాధర్ రెడ్డి,పార్నపల్లి కిషోర్,కోడి రమణ,చంద్రమౌళి,రవి, పద్మనాభ రెడ్డి,హఫీజ్,ఖాదర్, రాయుడు మరియు బ్యాటరీ ప్రసాద్ మరియు ఇతర వైకాపా నేతలు తదితరులు పాల్గొన్నారు.

## కోలా ప్రసాద్ కుమారుడి జన్మదినం

**- దివ్యాంగులకు అన్నదానం**

**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జులై 06:**దళిత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు,కేపీ ఫౌండేషన్ అధినేత డా.కోలా ప్రసాద్ కుమారుడు స్టాన్లీ దయాకర్ 13వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక వికలాంగుల కమ్యూనిటీ భవనంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా కేపీ ఫౌండేషన్ దివ్యాంగుల టైలరింగ్ శిక్షణా కేంద్రంలో స్టాన్లీతో కేక్ కట్ చేయించిన అనంతరం,సుమారు 30 మంది దివ్యాంగుల కుటుంబాలకు మాంసాహార భోజనాన్ని (బిర్యానీ) పంపిణీ చేశారు.సమాజంలో ఉన్నత స్థానాల్లో ఉన్నవారు తమ పిల్లల జన్మదినాలు,పెద్దల సంస్మరణ దినాలను నిరుపేదలు,అనాథలు, దివ్యాంగుల మధ్య జరుపుకుని వారికి భరోసానివ్వాలని డా.కోలా ప్రసాద్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కోలా ప్రసాద్ దంపతులు,వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు డా.ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి,శివాజీ రాజారెడ్డి,ట్రైనింగ్ టీచర్ మల్లీశ్వరి,పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు దేవిడ్,దేవరాజు తదితరులు పాల్గొన్నారు.



మనజనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
07 - 07 - 2026

## రైతుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న
# ప్రైవేట్ మైనింగ్ మాఫియా..

- అనుమతి లేని బ్లాస్టింగులతో బెంబేలెత్తుతున్న రైతన్నలు..
- పాడైపోతున్న పండ్ల తోటలు..





**ఓబులవారిపల్లి మన జనప్రగతి 06:-** ఓబులవారిపల్లి మండలం బొమ్మ వరం గ్రామ రెవెన్యూ పరిధిలోని ఉన్న ఓ ప్రైవేట్ మైనింగ్ వారు అనుమతి లేని బ్లాస్టింగ్ చేస్తూ రైతు లా ప్రాణాలతో చెలగాటమాడుతూ హెవీ బ్లాస్టింగ్ చేయడం వల్ల రాళ్లు వ్యర్థపదార్థాలు పండ్లతోటలపై పడి చేతికొచ్చిన పంట పాడైపోయి బొప్పాయి అరటి లాంటి తోటలు రైతులు నష్టపోతున్నారు మంగళంపల్లి బోటు మీద పల్లి గ్రామాల ప్రజలు కంటిమీద కునుకు లేకుండా ఈ అనుమతి లేని బ్లాస్టింగ్లు వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు బ్లాస్టింగ్ జరిగేటప్పుడు పండ్ల తోటలో రైతులు వ్యవసాయ పనులు చేసుకుంటూ ఉండగా బ్లాస్టింగ్ చేసేటప్పుడు అధిక రాళ్లు వ్యర్థపదార్థాలు తమ మీద పడి ప్రమాదాలు జరిగే సంఘటనలు ఉన్నందున ఎక్కడ బ్లాస్టింగ్ రద్దు చేయాలని సంబంధిత ఉన్నత అధికారులు చొరవచూపి రైతులు న్యాయం చేయాలని గ్రామాల రైతులు రెవెన్యూ అధికారులను కోరుతున్నారు అంతేకాకుండా ఏదైనా ప్రమాదం జరిగి రైతులు మృత్యువాత పడితే ఆ నష్టాలను ఇబ్బందులను ఎవరూ భరిస్తారని అందుకని బ్లాస్టింగ్ వల్ల ప్రమాదాలు పొంచి ఉన్నాయని రైతులు న్యాయం చేసి మైనింగ్ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలన్నారు

# దేవగిరిలో డెంగ్యూ నివారణపై విస్తృత అవగాహన ర్యాలీ



**బొమ్మనహాల్ మన జనప్రగతి జూలై 06:-**డెంగ్యూ నివారణ మాసోత్సవంలో భాగంగా బొమ్మనహాల్ మండలంలోని దేవగిరి గ్రామంలో వైద్యాధికారి డాక్టర్ చల్లా శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో "చేయి చేయి కలుపుదాం - డెంగ్యూ నివారణ కోసం పాటుపడుదాం" అనే నినాదంతో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ చల్లా శ్రీలక్ష్మి మాట్లాడుతూ..డెంగ్యూ వంటి విషజ్వరాల నివారణకు ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు,ప్రతి శుక్రవారం "డ్రై డేఫ్రైడే" పాటించి ఇంట్లోని నీటి పాత్రలు,డ్రమ్ములు,బకెట్లు వంటి వాటిని శుభ్రపరిచి గంటసేపు ఆరబెట్టి,అనంతరం నీటిని నింపి తప్పనిసరిగా మూతలు పెట్టుకోవాలని వివరించారు, అలాగే ఇంటి పరిసరాల్లో పాత టైర్లు,టెంకాయ చిప్పలు, పాడుబడ్డ రోళ్లు,పూల కుండీలు, వాటర్ బాటిళ్లు వంటి వాటిలో నీరు నిల్వ లేకుండా చూసుకుంటే దోమల పెరుగుదలను అరికట్టవచ్చని తెలిపారు,దీంతో డెంగ్యూ వంటి ప్రమాదకరమైన విషజ్వరాల బారిన పడకుండా రక్షణ పొందవచ్చని చెప్పారు. ప్రతి ఒక్కరూ దోమతెరలను ఉపయోగించడం,దోమల నివారణ చర్యలు పాటించడం ద్వారా కుటుంబ సభ్యుల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ చిలకమ్మ,ఆరోగ్య కార్యకర్తలు గోవర్ధన్,రమాదేవి,అంగన్వాడీ కార్యకర్త శైలజమ్మ,ఆశ కార్యకర్తలు శ్రావణి,లక్ష్మీదేవి తదితరులు పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు.

# పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలి




**రాయచోటి మన జనప్రగతి జులై 06:-** అన్నమయ్య జిల్లా పరిధిలోని అన్ని నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేసి రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నీ బలపరచాలని ఏఐసీసీ సెక్రెటరీ, రాష్ట్ర ఇంచార్జ్ గణేష్ యాదవ్ అన్నారు. సోమవారం రాయచోటి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి ప్రెసిడెంట్ గాజుల భాస్కర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతమే లక్ష్యంగా, జిల్లా స్థాయి నూతన కమిటీ (డీసీసీ) ఎంపిక భవిష్యత్తు కార్యాచరణపై జిల్లా వ్యాప్తంగా పార్టీని సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లగల నిబద్ధత కలిగిన నాయకులతో కూడిన డీసీసీ నూతన బాడీ ఎంపికపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. త్వరలోనే తుది జాబితాను ప్రకటిస్తామని తెలిపారు. ఏపీ సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలి మాట్లాడుతూ క్షేత్రస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడం, ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడటం ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టడంపై శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. డిసిసి ప్రెసిడెంట్ గాజుర్ భాస్కర్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ప్రతి కార్యకర్తను సమన్వయం చేసుకుంటూ, సమష్టి నిర్ణయాలతో పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగం రామకృష్ణారెడ్డి, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు సురేంద్ర రెడ్డి , జిల్లా మహిళా అధ్యక్షురాలు మల్లిక , ముఖ్య నాయకులు, పీలేరు నియోజకవర్గం ఇంచార్జ్ సోమశేఖర్ రెడ్డి , డిసిసి జనరల్ సెక్రెటరీ ఆర్గనైజేషన్ అమీర్ భాష , కోడూరు శాంతయ్య , బాబా సర్దార్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ వేగవంతానికి మండలంలో స్పెషల్ క్యాంపెయిన్



**సిద్ధవటం మన జనప్రగతి జూలై 06:-**సిద్ధవటం మండలంలో ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు మండల స్థాయి అధికారులు, ఫీల్డ్ స్థాయి సిబ్బందితో కలిసి ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ విజయ్ కుమార్ తెలిపారు. సోమవారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, రాజంపేట సబ్ కలెక్టర్ పర్యవేక్షణలో ప్రతి పోలింగ్ కేంద్రానికి బీఎల్ఓ, అదనపు బీఎల్ఓ, అంగన్వాడీ టీచర్,ఎస్హెచ్జీ వీఓఏ, ఫీల్డ్ అసిస్టెంట్తో కూడిన ఐదుగురు సభ్యుల బృందాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సోమవారం నాటికి 80 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేయడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని చెప్పారు.మండలంలోని 40 పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక క్యాంపెయిన్ జూలై 15 వరకు కొనసాగుతుందని, ఎన్యుమరేషన్ ఫారాలు అందని ఓటర్లు తమ పోలింగ్ కేంద్రాల పరిధిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కేంద్రాల్లో వాటిని పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఫణిరాజకుమారి,డిప్యూటీ ఎంపీడీఓ మెహెతాబ్ యాస్మిన్,ఉపాధి హామీ ఏపీఓ నరసింహులు,ఆర్ఐ ప్రసాద్,వెలుగు ఏపీఎం,బీఎల్ఓలు,సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# వై.ఎస్.ఆర్ కడప జిల్లాలో మాజీ సీఎం జగన్ రెండు రోజుల పర్యటన

## పులివెందులలో ప్రజాదర్బార్,ఇడుపులపాయలో ప్రత్యేక ప్రార్థనలు



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జులై 06:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నేటి నుంచి రెండు రోజుల పాటు వైఎస్సార్ (కడప) జిల్లాలో పర్యటించనున్నారు.ఈ పర్యటనలో భాగంగా పులివెందులలో 'ప్రజాదర్బార్' కార్యక్రమం,అలాగే ఇడుపులపాయలో నిర్వహించే ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొంటారు.పులివెందులకు ఉదయం 11:30 గంటలకు వైయస్ జగన్ మోహన్ రెడ్డి పులివెందుల చేరుకుంటారు.మధ్యాహ్నం భాకరాపురం క్యాంప్ కార్యాలయంలో నిర్వహించే 'ప్రజాదర్బార్' కార్యక్రమంలో పాల్గొంటారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజల నుంచి స్వయంగా వినతులు స్వీకరించి,వారి సమస్యలను అడిగి తెలుసుకోనున్నారు.ప్రజాదర్బార్ అనంతరం రాత్రికి పులివెందులలోని తన స్వగృహంలోనే ఆయన బస చేస్తారు.బుధవారంఉదయం 7:30 గంటలకు పులివెందుల నివాసం నుంచి బయలుదేరి ఇడుపులపాయకు చేరుకొని దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి ని పురస్కరించుకుని, ఇడుపులపాయలోని వైయస్సార్ ఘాట్ వద్ద నిర్వహించే ప్రత్యేక ప్రార్థనల్లో వైయస్ జగన్ పాల్గొంటారు.ఈ సందర్భంగా వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిస్తారు.వైయస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటనను పురస్కరించుకుని కడప జిల్లా వైఎస్సార్సీపీ శ్రేణులు,స్థానిక నాయకులు ఇప్పటికే భారీ ఏర్పాట్లు పూర్తి చేశారు.వైయస్సార్ జయంతి వేడుకలను పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా పార్టీ కార్యకర్తల్లో పండగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమం ముగిసిన అనంతరం ఆయన తిరిగి ప్రయాణమవుతారు.

# శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా సోమవార ప్రత్యేక పూజలు



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జులై 06:-**పులివెందుల పట్టణంలోని గుంత బజార్ సమీపంలో ఉన్న ఎంతో పురాతనమైన ప్రసిద్ధిగాంచిన శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో సోమవారాన్ని పురస్క రించుకొని శ్రీ మిట్టమ ల్లేశ్వరుని విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా తెల్లవారుజామున నుండి స్వామి వారికి ప్రధాన అర్చకులు రుద్ర,శివ స్వాముల ఆధ్వ ర్యంలో స్వామివారికి పంచామృత అభిషేకం, భస్మాభిషేకం,సహస్ర నామ అష్టోత్తర శతనామావళి, భీష్మాభిషేకం,లింగాష్టకం తదితర పూజా కైకర్యాల అనంతరం మిట్ట మల్లేశ్వరుడు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శ నమిచ్చారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు మాట్లాడుతూ శివాలయం లో ప్రతిరోజు విశేష పూజలు ధూప,దీప, నైవేద్యాలు,ఘనం గా నిర్వహించడం జరుగుతోందని అన్నారు.సోమవారాన్ని పురస్కరిం చుకొని ఆలయానికి పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని పరమశివునికి ఎంతో నమ్మకంతో భక్తి శ్రద్ధలతో మొక్కలు చెల్లించి విశేష పూజలు నిర్వ హించడం జరుగుతుందన్నారు. అనంతరం అనంతరం ఆలయ నిర్వా హకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అంద జేశారు.ఈ కార్యక్రమంలో భక్తులు ఎండొ మెంట్పరమశివుడు ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు,

# ఘనంగా ప్రాపర్టీ బజార్ వార్షికోత్సవం



**కాకినాడ మన జనప్రగతి జూలై 06:-**రియల్ ఎస్టేట్ రంగంలో ఎంతోమంది యాజమానులకు సొంత ఇంటి కలలను సాకారం చేస్తున్న ప్రాపర్టీ బజార్ మొదటి వార్షిక వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం ఈ వేడుకలను కాకినాడ ఆనంద్ థియేటర్ సమీపంలో ఉన్న కార్యాలయంలో సిబ్బంది సమక్షంలో ఘనంగా నిర్వహించారు. అన్ని తరగతుల గృహ యజమానులు మెచ్చే విధంగా ప్రాపర్టీ బజార్ అందుబాటులో గృహాలను నిర్మిస్తున్నట్లు ఫౌండర్, సీఎండి సిహెచ్ శివ సత్యసాయి ప్రసాద్ తెలిపారు. అనంతరం వార్షిక వేడుకల కేక్ కట్ చేసి సిబ్బందికి, సంస్థ ప్రతినిధులకు పంచారు. త్వరలోనే ప్రాపర్టీ బజార్ ప్రత్యేకమైన యాప్ రూపొందించనున్నట్లు ప్రసాద్ తెలిపారు.

# నేడు మండల సర్వసభా సమావేశం

**లింగాల మన జనప్రగతి జూలై 06:-**లింగాల మండల సర్వ సభ సమావేశము నేడు ఉదయం (మంగళవారం) 10 గంటలకు స్థానిక మండల పరిషత్ సభాభవనంలో నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీపీ ఏ.రమాదేవి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు.

# పొలంలో విద్యుత్ షాక్తో వ్యక్తి మృతి



**లింగాల మన జనప్రగతి జూలై 06:-**మండల పరిధిలోని పార్నపల్లి గ్రామంలోని గొర్తి రాఘవయ్య పొలంలో పనిచేస్తున్న కూలీ యామవరం మధు (48) సోమవారం సాయంత్రంవిద్యుత్ ఘాతంతో మృతి చెందాడు.గత 20 సంవత్సరాలుగా రాఘవయ్య దగ్గర మధు నమ్మకంగా కూలి పని చేసుకుంటూ జీవనం సాగించేవాడు.పార్నపల్లి సమీపంలోని తోటలో రాఘవయ్య,మధు ఇరువులు కలిసి పరిశీలించుతుండగా సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో విద్యుత్ మోటార్ కరెంటు రావడంతో స్టార్టర్ ఆన్ చేయుటకు వెళ్లిన మధుకు విద్యుత్ ఘాతం జరిగింది. దీంతో పక్కనే ఉన్న యజమాని రాఘ వయ్య కేకలు వేసి పక్క పొలాల్లోని రైతులను పిలిచి 108లో అపస్మారక స్థితిలో ఉన్న మధును పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ డాక్టర్లు మధును పరిశీలించి అప్పటికే మరణించినట్లు ధ్రువీకరించారు.ఈ సంఘటనపై లింగాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# ఆవాస్ యోజన గ్రామసభ




**రాయచోటి స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి జులై 06:-**లక్కిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ నందు గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో రెడ్డి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ఎండి షఫీ నాయక్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎస్ఎండి షఫీ నాయక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిరుపేదలకు ఆవాస్ యోజన పథకం కింద ఇంటి నిర్మాణాలకు మంజూరుకు సిద్ధంగా ఉన్నదని గ్రామ సభ ద్వారా 386 మందిని గుర్తించి గ్రామసభ ద్వారా మంజూరు ఇవ్వడం జరిగిందని గుర్తించిన వారికి జియో ట్యాగ్ నిర్వహించి లబ్ధిదారులకు ప్రభుత్వం నుండి అనుమతులు వచ్చిన తర్వాత ఇంటి నిర్మాణాలు చేపట్టవచ్చని అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ డిసిసిబి సభ్యులు రెడ్డి సుబ్బారెడ్డి మండల అభివృద్ధి అధికారి రెడ్డయ్య గ్రామపంచా యతీ కార్యదర్శి సుబ్బారెడ్డి కాంటాక్ట్ రాజు మండల తెలుగు యువత అధ్యక్షులు కొలిమి పకీరయ్య తదితరులు పాల్గొన్నారు

మనజనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
07 - 07 - 2026

# అక్రమ ఆటోల దోపిడీపై గ్రామస్తుల ఆగ్రహం


● అధిక చార్జీలకు అడ్డుకట్ట వేసి ఆర్టీసీ బస్సులు నడపాలని డిమాండ్






**పోరుమామిళ్ల మన జనప్రగతి జూలై 06:-** మండలంలోని కవలకుంట్ల గ్రామం నుంచి పోరుమామిళ్లకు తిరిగే ఆటోలు ప్రయాణికుల నుంచి అధిక చార్జీలు వసూలు చేస్తూ దోపిడీకి పాల్పడుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం 11 కిలోమీటర్ల దూరానికి ఒక్కో ప్రయాణికుడి నుంచి రూ.30 వసూలు చేస్తున్నారని, దీనిపై ప్రశ్నించిన వారితో కొందరు ఆటో డ్రైవర్లు దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. ఈ మార్గంలో ప్రయాణించే విద్యార్థులు, కూలీలు, చిరు వ్యాపారులు, ఆసుపత్రులకు వెళ్లే రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.అధిక చార్జీలతో పాటు ప్రయాణికుల భద్రత కూడా ప్రశ్నార్థకంగా మారిందని, ఆటోల్లో ప్రయాణించే సమయంలో భయాందోళనకు గురవుతున్నామని వాపోయారు.అదేవిధంగా ఈ మార్గంలో నడిచే పలువురు ఆటోలకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్, డ్రైవింగ్ లైసెన్స్, బీమా వంటి తప్పనిసరి పత్రాలు లేవని, ఇవి అక్రమంగా నడుస్తున్న ఆటోలేనని గ్రామస్తులు ఆరోపించారు.వెంటనే సంబంధిత అధికారులు స్పందించి అక్రమ ఆటోలపై చర్యలు తీసుకోవడంతో పాటు కవలకుంట్లపోరుమామిళ్ల మార్గంలో ఉదయం, సాయంత్రం వేళల్లో ఆర్టీసీ బస్సులు నడిపేలా చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు.

# మట్లి దేవాదాయ భూముల అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలి: గ్రామ ప్రజల డిమాండ్




**వీరబల్లి మన జనప్రగతి జూలై 06:-**మండలంలోని మట్లి గ్రామంలో ఉన్న శ్రీ కోదండ రామస్వామి ఆలయానికి చెందిన వందేళ్ల చారిత్రక దేవాదాయ భూములు అక్రమంగా ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిన వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, ఆలయ భూములను రక్షించాలని మట్లి గ్రామ ప్రజల తరపున సామాజిక కార్యకర్త కుందేటి నరేంద్ర నాయుడు ప్రభుత్వాన్ని కోరారు.ఈ మేరకు వీరబల్లి తహసీల్దార్‌కు ఆధారాలతో కూడిన రాతపూర్వక ఫిర్యాదు సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మట్లి రామలింగాపురం అగ్రహారానికి చెందిన సుమారు 436.19 ఎకరాల దేవాదాయ భూములను గ్రామానికి చెందిన ఒక మాజీ వీఏఓ/వీఆర్ఓ తన అధికారాన్ని దుర్వినియోగం చేసి, తన కుటుంబ సభ్యులు మరియు ఇతర ప్రైవేట్ వ్యక్తుల పేరిట నమోదు చేయించి అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు.1860 ఇనాం రికార్డులు, 1910 రీ-సెటిల్మెంట్ రిజిస్టర్ (ఆర్ఎస్ఆర్) అధికారిక రికార్డుల ప్రకారం ఈ భూముల ఇనాందారులైన చెంచు సుబ్బమ్మ, ఆదెమ్మలకు ప్రత్యక్ష వారసులు లేరని తెలిపారు. బ్రిటీష్ పాలన కాలంలోనే ఈ భూములు "శ్రీరామ కవచం" పేరుతో నమోదు చేయబడి, ఆలయ పూజలు, నిర్వహణ కోసం దేవాదాయ (ధర్మ ఇనాం) ఆస్తిగా చట్టబద్ధంగా గుర్తింపు పొందాయని వివరించారు.భూముల కంప్యూటరీకరణ (వెబ్‌ల్యాండ్) సమయంలో సంబంధిత మాజీ అధికారి రికార్డులను తారుమారు చేసి, దేవాదాయ శాఖ పరిధిలోకి వెళ్లాల్సిన భూములను ఉద్దేశపూర్వకంగా మళ్లించారని నరేంద్ర నాయుడు ఆరోపించారు. దేవాదాయ చట్టం సెక్షన్43, రిజిస్ట్రేషన్ చట్టం 22-ఏ(1)(సి) ప్రకారం నిషేధిత జాబితాలో చేరాల్సిన భూములను నమోదు కాకుండా అడ్డుకున్నారని అన్నారు.ఆలయం ఉన్న సర్వే నంబర్ 2164లోని 0.59 సెంట్ల భూమిని కూడా తన పేరుపై ఆన్‌లైన్ చేసుకున్నారని, కుటుంబ సభ్యుల పేరిట 62.44 ఎకరాలను అక్రమంగా నమోదు చేసి, అందులో 41.66 ఎకరాలను ఇతరులకు విక్రయించారని ఆరోపించారు. అలాగే 1956 ఇనాం రద్దు చట్టాన్ని ఉల్లంఘిస్తూ నిబంధనలకు విరుద్ధంగా రైత్వారీ పట్టాలు సృష్టించి, వాటి ఆధారంగా దేవాదాయ భూములను బ్యాంకుల్లో తాకట్టు పెట్టి రుణాలు పొందినట్లు తెలిపారు.గతంలో దేవాదాయ శాఖ, జిల్లా కలెక్టర్‌కు సమర్పించిన గ్రీవెన్స్ నంబర్ కె.డి.పి 202605252130ను పరిగణనలోకి తీసుకుని, తహసీల్దార్ కార్యాలయంలో ఉన్న అసలు ఇనాం రికార్డులను పరిశీలించాలని కోరారు. ఆర్వోఆర్ చట్టం కింద కేసు నమోదు చేసి, అక్రమంగా సృష్టించిన 259 పట్టాదారు ఖాతాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అధికార దుర్వినియోగానికి పాల్పడి దేవాదాయ భూములను ఆక్రమించి, రికార్డులను తారుమారు చేసిన మాజీ వీఏఓ/వీఆర్ఓపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేసి, మొత్తం 436.19 ఎకరాల ఆలయ భూమిని తిరిగి శ్రీ కోదండ రామస్వామి ఆలయానికి అప్పగించేలా చర్యలు తీసుకోవాలని, అలాగే తమ ఫిర్యాదుపై అధికారిక ఎండార్స్‌మెంట్ ఇవ్వాలని ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులను కుందేటి నరేంద్ర నాయుడు డిమాండ్ చేశారు.

# జేబీని కలసిన యువత నేత రజనీకాంత్ నాయుడు



**తిరుపతి మన జనప్రగతి జూలై 07:-** తెలుగుదేశం పార్టీ తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులైన జేబీ శ్రీనివాస్ ను తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కంకణాల రజనీకాంత్ నాయుడు సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. జేబీ శ్రీనివాస్ ను ఆయన కార్యాలయంలో రజనీకాంత్ నాయుడు తో పాటు 11వ యూనిట్ ఇంచార్జ్ గాలి పవన్ చౌదరి, కో యూనిట్ ముని గోపాల్, 11వ డివిజన్ టిడిపి అధ్యక్షులు జలపోతు చంద్రశేఖర్ రెడ్డి లు కలసి అభినందనలు తెలిపారు. రజనీకాంత్ నాయుడు మాట్లాడుతూ జేబీ శ్రీనివాస్ నేతృత్వంలో రాబోయే నగరపాలక సంస్థ ఎన్నికలలో కూటమి పార్టీ కైవసం చేసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అన్ని డివిజన్లో తెలుగుదేశం పార్టీ బలోపేతమే లక్ష్యంగా జేబీ పని చేస్తారని, పార్టీ నేతలను కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళతారని ఆకాంక్షించారు. 2029 ఎన్నికలలో తిరుపతిలో కూటమి పార్టీ తరపున ఎవరు నిలబడిన విజయం తప్పదని రజనీకాంత్ నాయుడు తెలిపారు.

# గంగిరెడ్డి మృతి పట్ల వైఎస్సార్సీపీ నేతల సంతాపం

● గంగిరెడ్డి మృతి పార్టీకి తీరని లోటు

● వేముల మండల వైకాపా కన్వీనర్ నాగెళ్ల సాంబశివరెడ్డి



**వేముల మన జనప్రగతి జూలై 06:-**వేముల మండల పరిధిలోని స్థానిక భూమయ్యగారిపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ సీనియర్ నాయకుడు ఓబులరెడ్డి గంగిరెడ్డి అనారోగ్యంతో సోమవారం ఉదయం మృతి చెందారు.ఆయన మృతి వార్త తెలుసుకున్న వెంటనే వైఎస్సార్సీపీ వేముల మండల కన్వీనర్ నాగెళ్ల సాంబశివరెడ్డి, జడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి,ఎంపీపీ భర్త వెంకటనారాయణ, మాజీ పీసీబీ సభ్యుడు మరక శివకృష్ణారెడ్డి తదితరులు భూమయ్యగారిపల్లికి చేరుకుని గంగిరెడ్డి పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఓబులరెడ్డి గంగిరెడ్డి పార్టీ ఆవిర్భావం నుంచి వైఎస్సార్సీపీ బలోపేతానికి అంకితభావంతో సేవలందించిన నాయకుడని కొనియాడారు.పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజలతో మమేకమై నిరంతరం పనిచేసిన నాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు.గంగిరెడ్డి మృతి పార్టీకి,ముఖ్యంగా వేముల మండల వైఎస్సార్సీపీ శ్రేణులకు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ,కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మల్‌రెడ్డి, సీనియర్ నాయకుడు పోరెడ్డి రాఘవరెడ్డి,కడప జిల్లా యువజన విభాగం కార్యనిర్వాహక సభ్యుడు చల్లా సునీల్ కుమార్,నాగప్ప,నారాయణస్వామి, పలువురు ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొని గంగిరెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించారు.

# గల్లంతైన మత్స్యకారుల కోసం సహాయక చర్యలు ముమ్మరం

**ఒక మత్స్యకారుడిని సురక్షితంగా వైజాగ్ కు తీసుకొచ్చిన నేవీ, మెరుగైన వైద్యం కోసం ఐఎన్ఎస్ డేగాకు తరలింపు**

**మిగిలిన మత్స్యకారుల కోసం రేయింబవళ్లు గాలింపు కొనసాగుతోంది: మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**




**అమరావతి మన జనప్రగతి జూలై 06:-** విశాఖపట్నం తీరంలో గల్లంతైన మత్స్యకార పడవలోని ఆరుగురు మత్స్యకారుల కోసం భారత కోస్ట్ గార్డ్, భారత నౌకాదళం, కోస్టల్ సెక్యూరిటీ పోలీసులు, విశాఖపట్నం పోర్ట్ అథారిటీ తదితర సంస్థలు సమన్వయంతో ముమ్మరంగా గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయని రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఇప్పటికే పడవ యజమాని కర్రి చిన్నను ఎంవీ యూనివర్స్ వెల్తీ అనే వాణిజ్య నౌక సురక్షితంగా రక్షించిందని మంత్రి తెలిపారు. అనంతరం భారత నౌకాదళం, భారత కోస్ట్ గార్డ్, కోస్టల్ సెక్యూరిటీ పోలీసులు, విశాఖపట్నం పోర్ట్ అథారిటీ సమన్వయంతో భారత నౌకాదళానికి చెందిన హెలికాప్టర్ ద్వారా ఆయన్ను వాణిజ్య నౌక నుంచి ఎయిర్‌లిఫ్ట్ చేసి సోమవారం సాయంత్రం ఐఎన్ఎస్ డేగా, విశాఖపట్నంకు సురక్షితంగా తరలించారని చెప్పారు. ప్రస్తుతం కర్రి చిన్న క్షేమంగా ఉన్నారని, మెరుగైన వైద్య చికిత్స కోసం గాజువాకలోని కిమ్స్ ఐకాన్ ఆసుపత్రికి తరలించినట్లు మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.మిగిలిన ఆరుగురు మత్స్యకారుల కోసం ప్రతికూల వాతావరణ పరిస్థితులు, బలమైన గాలులు, ఎత్తైన అలలు ఉన్నప్పటికీ గాలింపు చర్యలు ఏమాత్రం తగ్గకుండా కొనసాగుతున్నాయని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. కోస్ట్ గార్డ్ నౌకలు ఐసీజీఎస్ కనక్ లతా బరువా, ఐసీజీఎస్ వీరా నిరంతరం గాలింపు నిర్వహిస్తుండగా, వైమానిక నిఘా, ఎలక్ట్రానిక్ పర్యవేక్షణ కూడా కొనసాగుతోందని పేర్కొన్నారు. కోస్టల్ సెక్యూరిటీ పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న విశాఖ రేంజ్ ఐజీ గోపీనాథ్ జట్టి స్వయంగా సహాయక చర్యలను పర్యవేక్షిస్తూ అన్ని శాఖల మధ్య సమన్వయం చేస్తున్నారని మంత్రి తెలిపారు. మిగిలిన మత్స్యకారులను సురక్షితంగా గుర్తించి తీసుకురావడమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత. అందుబాటులో ఉన్న అన్ని నౌకలు, హెలికాప్టర్లు, సాంకేతిక వనరులతో నిరంతరాయంగా గాలింపు కొనసాగుతోంది. బాధిత కుటుంబాలు ధైర్యంగా ఉండాలి. ప్రభుత్వం వారికి అన్ని విధాలా అండగా ఉంటుందని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు.

# జేబిని కలిసిన టిడిపి నేతలు

**తిరుపతి మన జనప్రగతి జూలై 06:-** తెలుగుదేశం పార్టీ తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులైన జేబీ శ్రీనివాస్ ను ఎం ఆర్ పల్లి తెలుగుదేశం పార్టీ తిరుపతి నగర అధికార ప్రతినిధి రామచంద్రారెడ్డి నేతృత్వంలో పార్టీ నేతలు కలిసి అభినందనలు తెలిపారు. సోమవారం జేబి ని ఆయన కార్యాలయంలో రామచంద్రారెడ్డి తో పాటు నాగేంద్రబాబు, పాంద్రవేటి గిరి, రాజశేఖర్ లు శాలువతో సత్కరించి భవిష్యత్తులో రాజకీయంగా మరెన్నో ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. తిరుపతి నియోజకవర్గానికి బలమైన నేత జేబీ అని వారు కొనియాడారు.



## కోరంగి శాఖ గ్రంథాలయాన్ని సందర్శించిన అధ్యక్షుడు భూపతిరాజు



**కాకినాడ మన జనప్రగతి జూలై 06:-**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు భూపతిరాజు ఈశ్వరరాజు వర్మ (సాయిబాబు రాజు) తాళ్లరేవు మండలం, కోరంగి గ్రామంలో ఉన్న శాఖ గ్రంథాలయాన్ని సందర్శించి గ్రంథాల యం పనితీరుని శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను పరిశీలించి ఆ చుట్టుపక్కల గ్రామల నుంచి వస్తున్న విద్యార్థులకు ఏమైనా సౌకర్యాలు అవసరమా అని అడిగి తెలుసుకున్నారు. పాఠకులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

## ఉరవకొండలో మండలస్థాయి క్రీడా పోటీలు ప్రారంభం



**ఉరవకొండ మన జనప్రగతి జూలై 06:-**ఉరవకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మండలస్థాయి అనంతపురం స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ పోటీలు సోమవారం ప్రారంభమయ్యాయి. కోకో, వాలీబాల్, కబడ్డీ విభాగాల్లో పోటీలు నిర్వహించారు.కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యక్షత వహించగా, ఎంపీడీవో రవి ప్రసాద్, ఎంఈవో ఈశ్వరప్ప, ఎంఈవో-2 రమాదేవి తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పోటీల్లో విజేతలైన జట్లు తదుపరి నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధిస్తాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, క్రీడా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వేంపల్లెలో సంఘ వ్యతిరేక కార్యకలాపాలను అడ్డుకునేందుకే డ్రోన్లతో నిఘా



**వేంపల్లె మన జనప్రగతి జులై 06:-**సంఘ వ్యతిరేక కార్యకలాపాలను అడ్డుకునేందుకే వేంపల్లి పట్టణం పై డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచామని పట్టణ సిఐ నరసింహులు పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్, పులివెందుల డిఎస్పి మురళి ఆదేశాల మేరకు సోమవారం వేంపల్లి లోని ప్రధాన ప్రాంతాల్లో పోలీసులు డ్రోన్ కెమెరా ద్వారా నిఘా కార్యక్రమాన్ని నిర్వహించారు.బైపాస్ రోడ్డు,షాదీ ఖానా,ప్రియా తోట,చింతల మడుగుపల్లె ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచారు. మట్కా, జూదం, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం వంటి వాటిని ముందుగా అడ్డుకునేందుకే ఈ కార్యక్రమం నిర్వహించినట్లు సిఐ నరసింహులు వెల్లడించారు.

## వీరబల్లి ఆశ్రమం కబ్జా..దొంగ స్వామి అకృత్యాలపై కలెక్టర్‌కు ఫిర్యాదు



**వీరబల్లి మన జనప్రగతి జూలై 06:-** వైయస్ఆర్ కడప జిల్లా లోని వీరబల్లిలోని శ్రీ సచ్చిదానంద గీతా ఆశ్రమాన్ని కబ్జా చేసి, క్షుద్ర పూజలు, నకిలీ వైద్యం, మరియు దౌర్జన్యాలకు పాల్పడుతున్న మచ్చినేని ఎస్.డి.ఎన్ సరస్వతి స్వామిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.ఆశ్రమ భూములకు నకిలీ పత్రాలు సృష్టించి ప్రభుత్వ గృహ నిర్మాణ నిధులను స్వాహా చేయడంతో పాటు, పవిత్ర మర్రిచెట్టును నరికివేసి, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఈ దొంగ స్వామిపై రెవెన్యూ, పోలీస్, అటవీ శాఖలతో కూడిన 'ఉన్నత స్థాయి కమిటీ' ద్వారా విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. వెంటనే అతన్ని, అతని అనుచరులను గ్రామం నుంచి వెళ్లగొట్టి, ఆశ్రమాన్ని కాపాడాలని సామాజిక కార్యకర్త బి.ఆర్.సంజీవ రెడ్డి మరియు ఇతర గ్రామస్తులు

## నగరపాలక సంస్థకు 32వినతులు: కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి



**తిరుపతి మన జనప్రగతి జూలై 06:-** నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 32 వినతులు వచ్చాయని కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయంకు నేరుగా వచ్చి 24మంది వినతులు సమర్పించగా, ఎనిమిది మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. కాగా సుందరయ్య నగర్ నందు త్రాగునీటిలో మురుగునీరు కలుస్తోంది పరిష్కరించాలని, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద మురుగునీటి కాలువ బ్లాక్ అయ్యింది పరిష్కరించాలని, తుడా అపార్ట్మెంట్ నందు అనదికారికంగా గుడి నిర్మిస్తున్నారు పరిశీలించాలని, ఒకే ఇంటికి రెండు వాటర్ బిల్లులు వస్తున్నాయని, రైల్వే కాలనిలో రోడ్డు తవ్వి వదిలేశారు శుభ్రం చేయించాలని, వెంకటరమణ లేఔట్ నందు కాలువ పై జరుగుతున్న నిర్మాణాన్ని అడ్డుకోవాలని, పూల వీధిలో చెత్త తొలగించక పోవడం వలన పురుగులు పడి దుర్వాసన వస్తోందని, టిడిఆర్ బాండ్లు ఇప్పించాలని, మాలవ్యాజీ స్కూల్ పక్కన అంగన్వాడీ సెంటర్లో మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, మారుతీ నగర్ లో చెత్త తొలగించి, కాలువలు శుభ్రం చేయించాలని, ఈట్ స్ట్రీట్ లో బోరు మరమ్మతులు చేపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, రెవిన్యూ ఆఫీసర్ సేతు మాధవ్, డి.ఈ.లు వెంకట ప్రసాద్, రమణ, ఏసీపీ పార్వతి ప్రియ, సర్వేయర్లు కోటేశ్వరరావు, గురువారెడ్డి, మేనేజర్ హాసీమ్, శానిటరీ సూపర్ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై అర్జీలు స్వీకరించిన మంత్రి సవిత

**- వైసీపీ ఎంపీ అవినాష్ రెడ్డి ఆదేశాలతో ఆరు ఎకరాల భూమి కబ్జాకు మాస్టర్ ప్లాన్: మంత్రి సవిత**



**మంగళగిరి మన జనప్రగతి జూలై 06:-** ప్రజల నుంచి వచ్చిన వివిధ సమస్యలపై బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవితమ్మ, ఏపీ గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు గ్రీవెన్స్‌లో అర్జీలు స్వీకరించి, సంబంధిత అధికారులతో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గం ముద్దనూరు గ్రామానికి చెందిన మునగాల శ్రీనివాసరెడ్డి గ్రీవెన్స్ లో అర్జీ ఇస్తూ.. "నా భూమిని 17.22.2023 న వైసీపీ ఎంపీ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు జమ్మలమడుగు ఆర్డీఓ సర్వే నెం. 276/2ఆ, 24911, 276/1ఇ, 221/13, 231/12, 204 లోని 6 ఎకరముల భూమిని పులివెందుల బాస్కరరెడ్డి పేరుని ఆన్‌లైన్ లోకి మార్చ డం జరిగింది. ఈ విషయం కడప జిల్లా జాయింట్ కలెక్టర్ కి తెలియజేయగా.. ఆర్డీవో ఉత్తర్వులు రద్దు చేస్తూ 7.10.2025న ఉత్తర్వులు జారి చేశారు. పై విషయం స్థానిక ఎంఆర్ఓకి దృష్టికి ఎన్నిసార్లు తెచ్చిన సమస్యను పరిష్కరించడం లేదు." కలెక్టర్ ఆదేశాలను సైతం లెక్కచేయడం లేదని గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చారు అనంతపురం జిల్లా పుట్లూరు మండలానికి చెందిన రైతులు వాగును అడ్డుకోవడంతో 30 గ్రామాలకు తాగు, సాగునీటి సమస్య ఏర్పడిందని ఫిర్యాదు చేశారు. అనకాపల్లి జిల్లాకు చెందిన ఓ కాంట్రాక్టర్ ఎంఎన్ఆర్ఈజీఎస్ పనుల బిల్లులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేయగా, అన్నమయ్య జిల్లాకు చెంది న రైతులు భూ ఆక్రమణ సమస్యపై ఫిర్యాదు చేశారు. అదేవిధంగా పలువురు పింఛన్లు, రేషన్, ఇళ్ల నిర్మాణం, ఉద్యోగా లు, వైద్య సహాయం తదితర సమస్యలపై అర్జీలు సమర్పి ంచా రు. అన్ని ఫిర్యాదులను పరిశీలించి సంబంధిత శాఖల ద్వారా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని నాయకులు తెలిపారు.

## బోగారం చేనేత సహకార సంఘం ఎన్నికల గుర్తులు కేటాయింపు

**రామన్నపేట మన జనప్రగతి జూలై 06 :**యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, బోగారం గ్రామ చేనేత సహకార సంఘం ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఎన్నికల అధికారి అంజయ్య పోటీ చేస్తున్న అభ్యర్థులకు కేటాయించిన ఎన్నికల గుర్తులను అధికారికంగా విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం అడ్వైజర్ కమిటీ అధ్యక్షులు కోడి పాండునాథ్ మిత్రమ చేనేత సహకార సంఘం కార్మికులు ఇతర సభ్యులు పాల్గొన్నారు

## వైకాపా విమర్శలపై మంత్రి నారాయణ ఆగ్రహం





**నెల్లూరు మన జనప్రగతి జూలై 06:-** ప్రభుత్వ పాఠశాలలను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేక వైకాపా నేతలు నిరాధార ఆరోపణలు చేస్తున్నారని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ విమర్శించారు.సోమవారం నెల్లూరులోని మల్లెల సంజీవయ్య స్కూల్, ఏసీ నగర్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని, అందుకే ప్రతిపక్షాలు రాజకీయ లబ్ధి కోసం విమర్శలు చేస్తున్నాయని అన్నారు. అభివృద్ధికి అడ్డుపడితే ప్రజలు సహించరని, మంచిని చెడుగా చూపించే ప్రయత్నాలకు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మార్గదర్శకత్వంలో నెల్లూరులోని పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా కొత్త తరగతి గదులు, ఆధునిక ల్యాబ్‌లు, లైబ్రరీలు, ఇతర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని, వచ్చే విద్యాసంవత్సరానికి అన్ని పనులు పూర్తి చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నందన్, డీఈఓ బాలాజీరావు, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ఉదయగిరి అభివృద్ధికి పరిశ్రమలే పునాది: మంత్రి నారాయణ



**ఉదయగిరి మన జనప్రగతి జూలై 06:-** ఉదయగిరి ప్రాంత సమగ్ర అభివృద్ధికి పరిశ్రమల స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు.సోమవారం ఉదయగిరిలో నిర్వహించిన అభివృద్ధి సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, గత రెండేళ్లలో ఉదయగిరి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కోసం రూ.1,098.79 కోట్లు కేటాయించామని చెప్పారు. ఇప్పటికే నాలుగు పరిశ్రమలకు ఆమోదం లభించిందని, వాటి ద్వారా సుమారు 4 వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని వెల్లడించారు.రూ.1.70 కోట్లతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించిన మంత్రి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రానికి భారీ పెట్టుబడులు వస్తున్నాయని, పరిశ్రమలు, పర్యాటక రంగ అభివృద్ధితో ఉదయగిరి రూపురేఖలు మారనున్నాయని అన్నారు. అన్నా కాంటీన్లు, టిడ్కో ఇళ్ల నిర్మాణం వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం వేగవంతం చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర, ఎమ్మెల్యే కాకర్ల సురేష్, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆప్కో స్వర్ణోత్సవం సందర్భంగా నేతన్నలకు వరాల జల్లు: మంత్రి సవిత




**మంగళగిరి మన జనప్రగతి జూలై 06 :-** ఆప్కో స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత నేతన్నలకు పలు శుభవార్తలు ప్రకటించారు. త్వరలోనే లి'నేతన్న భరోసా'లి పథకాన్ని అమలు చేస్తామని, చేనేత సహకార సంఘాలకు రూ.6.50 కోట్ల బకాయిలను రెండు విడతల్లో చెల్లిస్తామని తెలిపారు.మంగళగిరిలో జరిగిన ఆప్కో స్వర్ణోత్సవ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ, ఈ నెల 15న రూ.4 కోట్లు, ఆగస్టు మొదటి వారంలో మరో రూ.2.50 కోట్ల బకాయిలు విడుదల చేస్తామని చెప్పారు. నేతన్నల పెట్టుబడి భారం తగ్గించేందుకు ఆప్కో ద్వారా నూలు సరఫరా చేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు.చేనేత రంగాన్ని బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆప్కోకు పూర్వ వైభవం తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ చేనేత ఉత్పత్తులకు విస్తృత ప్రచారం చేస్తూ బ్రాండ్ అంబాసిడర్లుగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆప్కో అధికారులు, చేనేత సహకార సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో నేతన్నలు పాల్గొన్నారు.

## పీజీఆర్ఎస్ అర్జీలు సకాలంలో నాణ్యతతో పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



**మదనపల్లి, మన జనప్రగతి జూలై 06:-** ప్రజల నుంచి వచ్చే పీజీఆర్ఎస్ అర్జీలను గడువులోపు, నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డీఆర్ఓ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్‌డీసీ మాధవ కృష్ణారెడ్డి, డీఎల్‌డీఓ లక్ష్మీపతి తదితర అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కార వేదికతో పాటు రెవెన్యూ క్లినిక్‌లలో అందిన అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎలాంటి పెండింగ్ లేకుండా అర్జీలను వేగంగా, నాణ్యతతో పరిష్కరించాలని, గ్రీవెన్స్ వ్యవస్థను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.ప్రభుత్వం నిర్వహించే ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా ప్రజల నుంచి వచ్చే అభిప్రాయాల్లో సానుకూల ఫలితాలు సాధించేలా అన్ని శాఖలు పనిచేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో జిల్లా మెరుగైన స్థానంలో నిలిచేలా ప్రతి శాఖ తన పనితీరును మెరుగుపరచాలని సూచించారు.ఈ పీజీఆర్ఎస్ కార్యక్రమంలో మొత్తం 275 అర్జీలు అందాయి. వాటిని సంబంధిత శాఖల అధికారులకు జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్ ఎండార్స్ చేసి, సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పెండింగ్ ఇంజనీరింగ్ పనులు వేగవంతం చేయాలి: కలెక్టర్ నిశాంత్ కుమార్



**మదనపల్లి మన జనప్రగతి జూలై 06:-** జిల్లాలో వివిధ ఇంజనీరింగ్ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న పెండింగ్ అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, ఇరిగేషన్, ఉపాధి హామీ, జాతీయ రహదారులు, ఆర్ అండ్ బి, ట్రాన్స్కో, ఏపీ ఎస్పీడీసీఎల్ తదితర శాఖల పనుల పురోగతిని ఆయన సమీక్షించారు.ప్రారంభం కాని పనులను వెంటనే ప్రారంభించి, పెండింగ్ పనులన్నింటినీ కార్యాచరణ ప్రణాళికతో పూర్తి చేయాలని సూచించారు. పీఎంజీఎస్‌వై రహదారులు, అంగన్‌వాడీ భవనాలు, ఆరోగ్య కేంద్రాలు, వన్ స్టాప్ సెంటర్, డీపీఆర్‌సీ భవనం నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆదేశించారు.గ్రామీణ నీటి సరఫరా పనుల్లో అంగన్‌వాడీ మరుగుదొడ్లు, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌లను గడువులోగా పూర్తి చేయాలని, తాగునీటి సమస్యలు తలెత్తితే ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని సూచించారు.ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన లిజలధార–100 రోజుల కార్యక్రమంలి పనులను లిఆగస్టు 7లోగాలి పూర్తి చేయాలని, ఉపాధి హామీ పథకం కింద మదనపల్లి మండలంలోని 29 సప్లై ఛానల్ పనులను ఈ నెల 10లోగా పూర్తి చేయాలని ఆదేశించారు.సమావేశంలో వివిధ ఇంజనీరింగ్ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బీసీల అభ్యున్నతే టీడీపీ లక్ష్యం: మంత్రి సవిత



**మంగళగిరి మన జనప్రగతి జూలై 06:-** బీసీల అభ్యున్నతే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో బీసీల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత తెలిపారు.సోమవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం మూడు బడ్జెట్లలో బీసీ సంక్షేమానికి రూ.1.37 లక్షల కోట్లు కేటాయించడం చారిత్రాత్మకమన్నారు. గురుకులాలు, బీసీ హాస్టళ్లు, విద్య, ఉపాధి, స్వయం ఉపాధి పథకాలకు భారీగా నిధులు వెచ్చిస్తున్నట్లు చెప్పారు.రాష్ట్రంలో 109 ఎంజేపీ గురుకులాల్లో సుమారు 50 వేల మంది విద్యార్థులు చదువుతున్నారని, మరో 10 కొత్త గురుకులాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బీసీ హాస్టళ్లలో మౌలిక సదుపాయాల మెరుగుదల, ఉచిత కోచింగ్, పోటీ పరీక్షలకు శిక్షణ, ఆదరణ 3.0 వంటి కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.బీసీల సామాజిక, రాజకీయ సాధికారత కోసం చర్యలు తీసుకుంటున్నామని, త్వరలో బీసీ రక్షణ చట్టాన్ని తీసుకురానున్నట్లు వెల్లడించారు. గత ప్రభుత్వం బీసీలను నిర్లక్ష్యం చేసిందని ఆరోపించిన మంత్రి, ప్రస్తుత ప్రభుత్వం సంక్షేమం, విద్య, ఉపాధి, రాయలసీమ అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు.


## పంచాయతీ రాజ్ డి.ఈ.గా పదోన్నతి పొందిన మనోహర్ రెడ్డికి శుభాకాంక్షలు



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జూలై 06:-** లింగాల మండల పంచాయతీ రాజ్ ఏ.ఈ.గా విధులు నిర్వహిస్తూ గ్రామ స్థాయి నుంచి ప్రజలకు విశిష్ట సేవలు అందించిన మనోహర్ రెడ్డి ఇటీవల పంచాయతీ రాజ్ డి.ఈ.గా పదోన్నతి పొందారు.ఈ సందర్భంగా సోమవారం పులివెందుల డి.ఈ. కార్యాలయంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారంలో అంకితభావంతో పనిచేసిన మనోహర్ రెడ్డి పదోన్నతి పొందడం అభినందనీయ మని అన్నారు. నూతన బాధ్యతల్లో మరింత సమర్థవంతంగా పనిచేసి ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్షించారు. మనోహర్ రెడ్డి సేవలను ప్రశంసిస్తూ, వారి పదోన్నతి యువ అధికారులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలు పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి.

**కర్నూలు బ్యూరో మన జనప్రగతి జూలై 06:**–ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా, అర్జీదారులు పూర్తిగా సంతృప్తి చెందేలా నాణ్యతతో కూడిన పరిష్కారాలను అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పీజీఆర్ఎస్) కార్యక్రమంతో పాటు ప్రతినెల మొదటి సోమవారం నాడు నిర్వహించే ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ఫిర్యాదుల స్వీకరణ భాగంగా ఎస్సీ, ఎస్టీ వర్గాల ఫిర్యాదులను స్వీకరిస్తున్న సమస్యలకు సంబంధించిన వినతులను కలెక్టర్ స్వీకరించి, వాటి సత్వర పరిష్కారానికి అధికారులకు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం ప్రభుత్వ యంత్రాంగం యొక్క ప్రధాన బాధ్యత అని, పీజీఆర్ఎస్ ద్వారా అందుతున్న ప్రతి అర్జీని అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి, నిర్ణీత గడువులోగా సమర్థవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా జిల్లా యంత్రాంగం పనిచేయాలని సూచించారు. అధికారులందరూ క్రమం తప్పకుండా ప్రజా సమస్యల పరిష్కార వేదికకు హాజరవ్వాలని,



గైర్హాజరును ఉపేక్షించకుండా, చర్యలు తీసుకొనబడతాయని పేర్కొన్నారు.అర్జీల పరిష్కారంలో జాప్యం ఉండకూడదని, పిటిషనర్లకు అందించే ఎండార్స్‌మెంట్‌లు స్పష్టంగా, సులభంగా అర్థమయ్యే విధంగా ఉండాలని సూచించారు. సమస్యను వెంటనే పరిష్కరించడం సాధ్యం కాని పరిస్థితుల్లో, అందుకు గల కారణాలను పూర్తిగా వివరించడంతో పాటు, తీసుకోబోయే చర్యలపై కూడా అర్జీదారులకు అవగాహన కల్పించాలన్నారు. ఫిర్యాదు అందిన వెంటనే సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి, వాస్తవ పరిస్థితులను తెలుసుకొని సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు న్యాయం జరిగేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. పీజీఆర్ఎస్‌లో నమోదవుతున్న "రీ ఓపెన్" మరియు "ఇంప్రాపర్ రెడ్రెసల్" కేసుల సంఖ్యను పూర్తిగా తగ్గించే దిశగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో నాణ్యత, పారదర్శకత, జవాబుదారీతనం స్పష్టంగా కనిపించాలని సూచించారు.ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక, మరియు భూసమ స్యలతో పాటు ఇతర చట్టపరమైన ఫిర్యాదులను, వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, చట్టప్రకారం నిర్ణీత గడువులోగా వేగంగా పరిష్కరిం చాలని స్పష్టం చేశారు. బాధితులకు తక్షణ న్యాయం చేకూర్చేందుకు, అధికారులు, సిబ్బంది నిరంతరం క్రియాశీలకంగా పనిచేయాలని వ్యాఖ్యానించారు. జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ దీప్తి, సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ డా. లోకనాథ్, జిల్లా సామాజిక సంక్షేమ అధికారి రాధిక, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి ప్రసూన, జిల్లా విద్యాధికారి సుధాకర్ పాల్గొన్నారు.

# గడువులోగా ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి చేయాలి

**• తహసీల్దార్ జల్లా శివశంకర్ రెడ్డి**



**వేంపల్లె మన జనప్రగతి జులై 06:**–ఎన్నికల కమిషన్ నిర్దేశించిన గడువు లోగా ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి చేయాలని బిఎల్ఓ లకు తహసీల్దార్ జల్లా శివశంకర్ రెడ్డి ఆదేశించారు. సోమవారం ఎస్ఐఆర్ ప్రక్రియ కార్యక్రమంలో పాల్గొని ఓటర్లకు అవగాహన కల్పించారు. ప్రతి బిఎల్ఓ తమ పరిధిలోని ప్రతి ఓటరుపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అర్హత కలిగి ఉన్న ఓటర్ల పేర్లు చేజారకుండా బిఎల్ఓ లు అప్రమత్తంగా, బాధ్యతగా పని చేయాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా మ్యాపింగ్ ప్రక్రియలో ఎలాంటి తప్పులకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. అంతేకాకుండా ఓటర్లు సమగ్ర నివేదికతో ఎస్ఐఆర్ పత్రాలు బిఎల్ఓ లకు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓ గంగిరెడ్డి, ఎంపిటిసి కటిక చంద్రశేఖర్, బూత్ కమిటీ కన్వీనర్ ఖాజా, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వారం రోజుల్లోగా ఎన్యుమరేషన్ ఫారమ్‌లను పూర్తి చేసి సమర్పించాలి.

## ప్రభుత్వ ఉద్యోగులు,వారి కుటుంబ సభ్యుల ఓటరు నమోదు,సవరణలు వంద శాతం పూర్తి చేయాలి.

**కర్నూలు బ్యూరో మన జనప్రగతి జులై 06:**–రాబోయే డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్ (ఓటర్ల ముసాయిదా జాబితా) ప్రచురణను పురస్కరించుకుని జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యుల ఓటరు నమోదు, వివరాల సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి ఆదేశించారు. సోమవారం కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందుకోసం కేటాయించిన ఎన్యుమరేషన్ ఫారమ్‌లు వారం రోజుల్లోగా పూర్తి చేసి సంబంధిత బూత్ లెవెల్ ఆఫీసర్లకు (బీఎల్ఓలు) తప్పనిసరిగా అందజేయాలని సూచించారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల్లో ఓటు హక్కుకు అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ వివరాలు సక్రమంగా నమోదయ్యేలా ఎన్యుమరేషన్ ఫారమ్‌లను పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి శాఖాధిపతి తమ కార్యాలయంలోని



సిబ్బందికి ఈ సమాచారాన్ని వెంటనే చేరవేసి, ఫారమ్‌ల పంపిణీ, పూరణ, సేకరణ ప్రక్రియను నిర్ణీత గడువులో శాతం వంద పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఎన్యుమరేషన్ ఫారమ్‌ల సమర్పణకు పాటించాల్సిన ముఖ్య నిబంధనలు: ప్రతి పూర్తి చేసిన ఎన్యుమరేషన్ ఫారమ్‌కు అభ్యర్థి ఇటీవల తీసిన పాస్‌పోర్ట్ సైజు ఫోటోను తప్పనిసరిగా జత చేయాలి. ఈ ప్రక్రియలో అంగీకరించబడే 12 రకాల అధికారిక గుర్తింపు పత్రాల వివరాలతో కూడిన సర్క్యులర్‌ను ఇప్పటికే అన్ని శాఖల కార్యాలయాల అధికారిక గ్రూపులలో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.పుట్టిన సంవత్సరం ఆధారంగా సమర్పించాల్సిన గుర్తింపు పత్రాలు: 1987కు ముందు పుట్టిన వారు తమ స్వంత గుర్తింపు పత్రం (ఐ.డీ ప్రూఫ్) మాత్రమే సమర్పిస్తే సరిపోతుంది. 1987 నుంచి 2004 మధ్య పుట్టిన వారు: తమ స్వంత గుర్తింపు పత్రంతో పాటు తల్లి లేదా తండ్రి గుర్తింపు పత్రాన్ని కూడా జత చేయాలి. 2004 తర్వాత పుట్టిన వారు: తమ స్వంత గుర్తింపు పత్రంతో పాటు తల్లి మరియు తండ్రి ఇద్దరి గుర్తింపు పత్రాలను తప్పనిసరిగా సమర్పించాలి. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, కార్యాలయాధిపతులు తమ పరిధిలోని ప్రతి ఉద్యోగికి ఈ మార్గదర్శకాలను తెలియజేసి, ఎన్యుమరేషన్ ఫారమ్‌ల పంపిణీ, పూరణ, సేకరణ ప్రక్రియను ఒక వారం గడువులోగా శాతం వంద పూర్తి చేసి సంబంధిత అధికారులకు అందజేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్ సిద్ధీకరణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా ప్రతి అర్హుడి ఓటరు వివరాలు సక్రమంగా నమోదు కావడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# భక్తుల హృదయాల్లో జ్ఞానాన్ని వెలిగించేందుకు అఖండ జ్యోతి

**- సత్యసాయి సేవా సమితి కన్వీనర్ కుంచా సాయినాథ్**




**వేంపల్లె మన జనప్రగతి జులై 06:**–శ్రీ సత్య సాయి సేవా ఆర్గనైజేషన్స్ చేపట్టిన శ్రీ సత్యసాయి అఖండ జ్యోతి – స్పిరిట్ ఆఫ్ యూనిటీ రన్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సత్యసాయి సేవా సమితి కన్వీనర్ కుంచా సాయినాథ్ వెల్లడించారు. సోమవారం వేంపల్లెలో అఖండ జ్యోతి (దీపాన్ని), కాగడా దీపంతో పాటు స్వామివారి చిత్రపటాన్ని మోస్తూ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలోని భజన మందిరంలో అఖండ జ్యోతిని కొలువుతీర్చి పూజలు, భజనలు చేశారు. ఆయన మాట్లాడుతూ భక్తుల హృదయాల్లో జ్ఞానాన్ని వెలిగించేందుకు ఈ అఖండ జ్యోతిని గ్రామంలోని భక్తులకు దర్శింపజేశామని, పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయంలో 2025, ఆగస్టు17న అఖండ జ్యోతిని ప్రారంభించుకొని, దేశంలోని 5 ప్రాంతాలకు పంపారన్నారు. పుట్టపర్తిలో ఈ నెల 26న జ్యోతితో పాటు స్పిరిట్ ఆఫ్ యూనియన్ రన్ నిర్వహించ బడుతుందన్నారు. అలాగే భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి, రాయవరం శివరావు, పుల్లగూర గోవర్ధన్, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

**• ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు: జిల్లా ఎస్.పీ హెచ్చరిక**

**కడప మన జనప్రగతి జూలై 06:**– ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ హెచ్చరించారు. సోమవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన వాహన తనిఖీల్లో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 148 కేసులు నమోదు చేసి, రూ. 38,795 జరిమానా విధించడం జరిగిందని జిల్లా ఎస్.పి తెలిపారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, కార్లలో వెళ్లే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని జిల్లా ఎస్.పి సూచించారు. రాంగ్ రూట్ డ్రైవింగ్ ప్రమాదకరమని , రాంగ్ రూట్ డ్రైవింగ్ పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ చేస్తే తాటతీస్తామంటున్న మైదుకూరు అర్బన్ పోలీసులు

**- అత్యాధునిక డ్రోన్ కెమరాతో పెట్రోలింగ్**

**మైదుకూరు మన జనప్రగతి జులై 06:**– వై.ఎస్.ఆర్ కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు మైదుకూరు అర్బన్ సీఐ కె.రమణా రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది ఈవ్ టీజింగ్ పై కఠిన చర్యలకు ఉపక్రమించారు. ఇటీవల కాలంలో ఈవ్ టీజింగ్, పెద్దపెద్ద శబ్దాలు వచ్చే బైక్స్ తో విద్యార్థినులను వేధిస్తున్నట్లు అందుతున్న ఫిర్యాదుల నేపథ్యంలో స్కూళ్ల, కాలేజిల ప్రారంభ ముగింపు సమయాల్లో విద్యార్థులకు అండగా తామున్నామంటూ విద్యాసంస్థల వద్ద అత్యాధునిక డ్రోన్ కెమరా తో పోలీస్ గస్తీని ముమ్మరం చేశారు. ఈవ్ టీజింగ్ కు అవకాశం ఉండే ఏరియాలలో డ్రోన్ కెమరాతో పెట్రోలింగ్ మరియు పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేశామని ఆకతాయిలు పట్టుపడితే కేసు నమోదు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని సి.ఐ కె.రమణా రెడ్డి హెచ్చరించారు. తీవ్ర స్థాయిలో హెచ్చరికలు జారీ చేసి సిబ్బంది ఆకతాయిలను పట్టుకునే పనిలో నిమగ్నమయ్యారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు మీ పిల్లలు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మీరు మీ పిల్లల ప్రవర్తనను గమనించాలని పోలీసులకు పట్టుబడితే మాత్రం కేసులు తప్పవని హెచ్చరించారు.మైదుకూరు పట్టణం లో మహిళల పిల్లల భద్రత కార్యక్రమంలో భాగంగా అన్ని పాఠశాలలు, కళాశాలల దగ్గర విజిబుల్ పోలీసింగ్ చేస్తూ ఈవ్ టీజింగ్ పై కఠిన చర్యలు తీసుకుంటున్నారు. పోలీసులు తమ రక్షణకు అండగా ఉంటూ ఈ విధమైన ఏర్పాటు చేయడం పట్ల పట్టణ ప్రజలు, విద్యార్థినులు, మహిళలు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మాజీ వర్క్ ఇన్‌స్పెక్టర్ ఎం.దావీదు మృతి..పలువురు నేతల నివాళి



**వజ్రకరూరు మన జనప్రగతి జూలై 06:**–వజ్రకరూరు గ్రామానికి చెందిన మాజీ పంచాయతీరాజ్ శాఖ వర్క్ ఇన్‌స్పెక్టర్ ఎం.దావీదు ఆదివారం తెల్లవారుజామున అనారోగ్యంతో కన్నుమూ శారు. ఆయన వజ్రకరూరు మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ ఎం. మోనాలిసా తండ్రి, వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు నల్లబోతుల రాజు మామగారు.దాదాపు 14 సంవత్సరాల పాటు పంచాయతీరాజ్ శాఖలో వర్క్ ఇన్‌స్పెక్టర్‌గా వజ్రకరూరు మండలంలో సేవలందించిన దావీదు తన స్నేహశీలత, సేవాభావం, అందరితో కలిసిమెలిసి ఉండే స్వభావంతో ప్రజల అభిమానాన్ని చూరగొన్నారు.దావీదు మృతిపట్ల వజ్రకరూరు మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు సోమశేఖర్ రెడ్డి, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు డి. సురేష్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్లెల జగదీష్, మాజీ ఎంపీపీ తిప్పయ్య, ప్రజాసంఘాల నాయకులు సాకే హరి, నింబగల్లు గోపాల్, చిన్న రాయుడు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ప్యాపిలి కిష్ట, బీమా పురుషోత్తం,శ్రీరాములు, ఓబులేసు తదితరులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా దావీదు భౌతికకాయానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించిన నాయకులు, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

PRINTER, PUBLISHER AND OWNED BY **YADATI VIVEKANANDA REDDY YADAV**, AND PRINTED AT M/S GOKUL PUBLICATIONS, # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), PUBLISHED AT # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), Editor : YADATI VIVEKANANDA REDDY YADAV, E-Mail :manajanapragathi@gmail.com, Cell : 8125555507 RNI No : - APTEL/2021/80174